04 . 01 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 211 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## రైతులతో అసెంబ్లీకి పాదయాత్ర

- అసెంబ్లీ ముట్టడికి ఆదిలాబాద్ రైతుల యత్నం..
- అడ్డుకున్న పోలీసులు రైతులను అరెస్ట్ చేసి తరలించిన పోలీసులు..
- బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి యత్నించిన రైతులు..
- అదిలాబాదులోని కోరట చనాక ప్రాజెక్ట్ పూర్తి చేయాలని డిమాండ్..

**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:** ఆదిలాబాద్ జిల్లాలోని కోర్టా చంకా ప్రాజెక్టు పరిధిలో ఉన్న పిప్పల్కోటీ రిజర్వాయర్ విషయంలో రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే తెలిపారు. ఈ రిజర్వాయర్ కోసం 2018లో సుమారు 1,200 ఎకరాల భూమి సేకరించగా,

## నీళ్లపై సభలో సిరయస్‌గా చర్చ

### లాబీల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల పచార్లు

### సభ్యుల తీరుపై మండిపడ్డ సీఎం రేవంత్

- కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి
- సభలో చర్చకు రాకుండా తప్పించుకున్న బిఆర్ఎస్
- సభకు వచ్చి సలహాలు ఇవ్వాల్సిన కెసిఆర్ ఎక్కడ
- పార్టీ కార్యాలయాల్లో కాదు..సభకు వచ్చి మాట్లాడాలి
- శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన చర్చలో సీఎం రేవంత్



**హైదరాబాద్,జనవరి3( వెలుతురు):** తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో 'నీళ్లు – నిజాలు'పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్‌గా స్పందించారు. ప్రభుత్వం కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సమయంలో.. కొందరు ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరు కావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఇది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమనిపేర్కొన్నారు. ప్రజలు అసెంబ్లీ సమావేశాలను గమనిస్తున్న వేళ ఎమ్మెల్యేలు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సభలో లేని ఎమ్మెల్యేల తీరు.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలపై చర్చ జరుగు తున్నప్పుడు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనం చూపించాల్సిన అవసరం ఉందని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విప్‌లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే లాబీల్లో ఉన్న ఎమ్మెల్యేలందరినీ సభలోకి పిలిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విప్‌లను ఆదేశించారు. శాసనసభలో క్రమశిక్షణ, హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని సీఎం గుర్తు చేశారు. అలాంటి సమయంలో సభకు దూరంగా ఎమ్మెల్యేలు ఉండటం సరైన పద్ధతి కాదని చెప్పుకొచ్చారు. ప్రతి ఎమ్మెల్యే పార్టీకి, ప్రభుత్వానికి జవాబుదారుడుగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయంలో మాట్లాడాల్సిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేల సభకు గైర్హాజరు కావడం

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

### సవరణ బిల్లును ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ

### బిల్లు ఆవశ్యకతను వివరించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,జనవరి3 వెలుతురు:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం

## కొండగట్టు అంజన్న.. నా ప్రాణదాత

- స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- పలు అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన



**జగిత్యాల,జనవరి3 వెలుతురు:** కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తితిదే నిధులతో





## నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

- గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలు గుర్తిస్తే ఇండ్ల కోసం ఇస్తాం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా జరుగుతుందని, ఇప్పటికే ఒక విడత ఇండ్లు మంజూరు చేశామని, మరో మూడు విడతలుగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వంలాగ ఎన్నికలప్పుడే ఇండ్ల గురించి హామీలు ఇవ్వకుండా తాము చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. పేదవాని ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి సంవత్సరం మార్చి– ఏప్రిల్ నెలల కాలంలో ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. శనివారం శాసనసభలో పలువురు శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సవివరంగా సమాధానాలు ఇచ్చారు. ఇప్పటికే తొలి విడతగా మంజూరు చేసిన 4.50 లక్షల ఇండ్లలో సుమారు 3లక్షల ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని, సుమారు 52వేల ఇండ్లు గృహప్రవేశానికి సిద్దంగా ఉన్నాయని తెలిపారు. వచ్చే వర్షాకాలంలోగా తొలివిడత మంజూరైన ఇండ్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. మరో మూడువిడతలుగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించి అసంపూర్తిగా వదిలేసి, ఆర్థిక సాయం అందించని ఇండ్లకు తమ ప్రభుత్వం 204 కోట్ల రూపాయిలను విడుదల చేసిందని, రాష్ట్రంలోని 133 కాలనీల్లో 36వేల ఇండ్లు మొండిగోడలతో మిగిలిపోయాయని, మౌలిక సదుపాయాలకు నోచుకోలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు, డిప్యూటీ సిఎం భట్టిగారి సూచనల మేరకు744 కోట్ల రూపాయిలతో పౌర సదుపాయాలు కల్పించామని తెలిపారు. కొన్ని 2

## పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

- అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు
- అసెంబ్లీలో డిప్యూటి సిఎం భట్టి వెల్లడి
- అందెశ్రీ కుటుంబానికి అండ
- కొడుకుకు ప్రభుత్వం ఉద్యోగం
- అసెంబ్లీలో సవరణ బిల్లు ప్రవేశపెట్టిన భట్టి



**హైదరాబాద్,జనవరి3 వెలుతురు:** పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ

## బిఆర్ఎస్ హయాంలో ఎపి కృష్ణా జలాల జలదోపిడీ

- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు
- రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఎపి
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బిఆర్ఎస్
- చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సిఎం కెసిఆర్
- కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,జనవరి3 వెలుతురు:** బిఆర్ఎస్ హయాంలోనే ఎపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్

## కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

- మోడీపై వ్యక్తిగత విమర్శలపై మండిపాటు
- ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,జనవరి3 వెలుతురు:** మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు.

## ఆనాడు విపక్షంలో అన్నదేమీ..ఇప్పడు చేస్తున్నదేమిటి

- పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు హాజరు కామనలేదా
- నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు



**హైదరాబాద్,జనవరి3 వెలుతురు :** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు

## పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలం

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టం
- ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,జనవరి3 వెలుతురు:** ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఫలితాలు సుస్పష్టమని పేర్కొన్నారు. పాలసీ సంస్కరణలతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని తెలిపారు. దేశీయ పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడం ప్రజలకు శుభవార్త అన్న ఆయన.. ముందుచూపుతో అమలు చేస్తున్న పాలసీ సంస్కరణల

## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

- అయినా పట్టించుకోని సిఎం రేవంత్ రెడ్డి
- జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు



## రైతులతో అసెంబ్లీకి పాదయాత్ర

ఇప్పటివరకు కేవలం 180 ఎకరాలకు మాత్రమే పరిహారం చెల్లించారు. మిగిలిన భూములు ఇచ్చిన రైతులు ఏళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.కాలువల నిర్మాణ పనులు పూర్తయ్యినా ఇప్పటికీ నీటి పంపిణీ ప్రారంభం కాలేదు, దీంతో భూములు కోల్పోయిన రైతులు మరియు కమాండ్ ఏరియాలోని రైతులు నష్టపోతున్నారు.రైతుల భూములతో నిర్మించిన ప్రాజెక్టులో కాంట్రాక్టర్లకు ప్రాధాన్యం ఇచ్చి రైతులను విస్మరించడం తగదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వెంటనే పెండింగ్ పరిహారం విడుదల చేసి, మిగిలిన పనులు పూర్తి చేసి నీటి పంపిణీ ప్రారంభించాలి అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లేందుకు రైతులతో కలిసి పాదయాత్రగా వెళ్లాలనుకుంటే, పోలీసులు అడ్డుకోవడం దారుణం. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం. రైతుల గొంతును నొక్కే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే ఆపాలి" అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే అన్నారు.

## కొండగట్టు అంజన్న..నా ప్రాణదాత

భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది' అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.

## ఆనాడు విపక్షంలో అన్నదేమి..ఇప్పుడు చేస్తున్నదేమిటి

మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## పెట్టుబడుల ఊపు కొత్త సంవత్సరానికి బలం

ప్రభావం ఇదని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందుతున్నాయన్నారు. ప్రోత్సాహకాల పంపిణీలో పారదర్శకత కోసం ఎస్క్రో ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టామని వెల్లడించారు. రంగాలవారీగా స్పష్టమైన విధానాలు అమల్లోకి తీసుకొచ్చామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్న ఇన్వెస్టర్లకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. విజన్‌పై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ బృందం చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఇది విజయానికి ముగింపుగా కాకుండా.. భవిష్యత్ అభివృద్ధికి పునాదిగా అభివర్ణిద్దామని పిలుపునిచ్చారు. పెట్టుబడులు, భాగస్వామ్యాలు, స్థిరమైన వృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి పెట్టిందని వెల్లడించారు.

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

తీసుకుంది. పంచాయతీరాజ్ చట్టంలోని 21వ సెక్షన్‌ను సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ శనివారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా, గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. అంటే, ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వ్యక్తులు కూడా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేయడానికి చట్టపరంగా అర్హత సాధించారు. ఈ బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెడుతూ, మారుతున్న కాలానికి , రాష్ట్ర అభివృద్ధి పరిణామాలకు అనుగుణంగా జనాభా పెరుగుదల రేటును సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలోనే ఈ నిబంధన తొలగింపును రాజకీయ పక్షాలతో పాటు సాధారణ ప్రజలు కూడా స్వాగతించారని ఆమె గుర్తు చేశారు. గతంలో ఈ నిబంధనపై ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయగా, ఇప్పుడు దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేశారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ స్థాయి రాజకీయాల్లో నాయకత్వం వహించాలని ఆశపడే ఎంతో మంది అభ్యర్థులకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్లయింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

**సూర్యాపేట,జనవరి3 వెలుతురు:**

తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీవీబీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అన్ని ÷ర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కోదాడ వరకు నీళ్లు ఇచ్చే డిస్ట్రిబ్యూటరీ కాల్వ 70 కిలోమీటర్లు ఉంటుందని... ఈ కాల్వను సరిగా మెయింటెనెన్స్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. రుద్రమదేవి చెరువు పరిశీలించానని....700 ఎకరాల్లోని ఈ చెరువుకు గోదావరి నీళ్లు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సారెస్పీ స్టేజ్- 2లో భాగంగా నల్గొండ జిల్లాలో రిజర్వాయర్లు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగేలా రిజర్వాయర్లు కట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించాలని కవిత కోరారు.

## నీళ్లపై సభలో సిరయస్‌గా చర్చ

దారుణమని సిఎం అన్నారు. శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా సీఎం మాట్లాడారు.ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం జరిగింది. ఎంతో అనుభవం ఉన్న మాజీ సీఎం సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నా. కేసీఆర్.. నదీ జలాల గురించి మాట్లాడితే రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు చెప్తారనుకున్నా. సభల్లో మాట్లాడిన దానికంటే.. అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుంది. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవటం విచారకరం. గతంలో భారత రాష్ట్ర సమితి నేతలు అవమానించినా.. కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకుంటే .. అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుంది. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే ప్రతిపక్ష నేత కేసీఆర్. పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుంది. అందుకే కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చ చేపట్టాం. కానీ, ఆయన మాత్రం సభకు రాలేదు. చట్టసభలంటే వారికి చిన్న చూపు' అని సీఎం అన్నారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు.కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు. ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి. సభకు వచ్చి కేసీఆర్ దగ్గర ఉన్న సమాచారం ప్రభుత్వానికి ఇస్తారనుకున్నామని.. కానీ అసెంబ్లీకి ఎందుకు రావట్లేదో కారణం చెప్పాలని నిలదీశారు. కేసీఆర్ సూచనలు ఇస్తే తీసుకుందామని తాము అనుకున్నామని తెలిపారు. కృష్ణానీటిపై ఒకరోజు, గోదావరి నీటిపై మరో రోజు చర్చ పెట్టాలని అనుకున్నామని చెప్పారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సభకు వచ్చి కేసీఆర్ అనుభవాలు తమతో పంచుకోవాలని తాను పదేపదే ఆయన్ను కోరుతున్నామని అన్నారు. గతంలో మాజీ మంత్రి జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క పోషించిన పాత్ర పోషించాలని తాము కోరామని తెలిపారు. జానారెడ్డి, భట్టిలను ఆనాడు అవమానించినా భరించి సభకు వచ్చి సలహాలు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

# నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

బిహెచ్‌కే ఇండ్లను నిర్మించి ఎవరికీ కేటాయించలేదని, అసంపూర్తి ఇండ్ల కోసం 455 కోట్ల రూపాయిలు మంజూరు చేశామని వీటిని కూడా అర్హులకు అందజేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వంలోని పెద్దమనిషి హామీ ఇచ్చి వదిలేసిన వాసాలమర్రిలో కూడా తామే ఇండ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి సభకు తెలిపారు. 2బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి అర్హులకు పార్టీప్రమేయం లేకుండా మంజూరు చేస్తామని అసంపూర్తి ఇండ్ల పూర్తి కోసం నిధుల మంజూరుకు ఇప్పటికే క్యాబినెట్ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుందని, అర్బన్ పాలసీ మేరకు త్వరలో లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు 2014లో రాష్ట్రంలో 3లక్షల రూపాయిల ఖర్చుకాగల ఇండ్లను అప్పటి ప్రభుత్వం మంజూరు చేసి నిధులు విడుదల చేయలేదని. అదేవిధంగా సుమారు 12 వేల ఇండ్లను పునాదుల స్థాయిలోనే వదిలేసినందున వీటిపై నిర్ణయం తీసుకోవాల్సిఉందని తెలిపారు. ఈ పథకం కింద లబ్దిదారులకు అప్పటివరకు జరిగిన చెల్లింపులు మినహా మిగిలిన మొత్తాన్ని ఇస్తామని, అర్హులను గుర్తించి నిజమైన పేదలకు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన 2బిహెచ్‌కే ఇండ్ల నిర్మాణం, మౌళిక సదుపాయాల కల్పన, ప్రజాప్రతినిధుల సూచనల అమలు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిహెచ్ఎంసీ పరిధిలో గృహనిర్మాణానికి స్దలాలను గుర్తించి మంజూరు చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లాల పరిధిలో ఇండ్ల సమస్యలపై ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 వారీగా గుర్తిస్తామని, రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మందిని గుర్తించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సిద్దంగా లభ్యమయ్యే స్థలాలను గుర్తిస్తే వాటిని నిరుపేదలకు ఇండ్ల స్థలాలుగా మంజూరు చేస్తామని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో 400-600 చదరపు అడుగుల పరిమితికి మించి ఇండ్లు నిర్మించుకున్నవారికి మినహాయింపు ఇస్తామని, గిరిజన ప్రాంతాల్లో అటవీశాఖతో సమస్యలు రాకుండా స్థలాల మంజూరు, ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.సింగరేణి ప్రాంతంలో ఇండ్ల పట్టాల పెండింగ్ సమస్యను కూడా క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఒడుదుడుకులు ఉన్నాసరే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.

### అసెంబ్లీలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రసంగం

పోతిరెడ్డిపాడు లో 11 వేల క్యూసెక్కులను 42 వేల క్యూసెక్కులుకు, మళ్లీ వీటిని 92 వేల క్యూసెక్కులాగా రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పక్క రాష్ట్ర నీళ్లను దోచుకున్నది. పది సంవత్సరాలు పరిపాలించిన ముఖ్యమంత్రి గారికి పూర్తిగా తెలుసుమచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ కూడా పర్మిషన్ లేనిది కూడా కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే జరిగింది విభజన నాటికి తెలంగాణలో సుమారు 30 ప్రాజెక్టులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో జీవోలు ఇచ్చారు. ఇంకా అవి నిర్మాణాలను జరుగుతున్నాయి, వాటి పనులు వివిధ దశల్లో ఉన్నాయి. రెండవ సారి కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత టిఆర్ఎస్ ను బీఆర్ఎస్ మార్చి జాతీయ పార్టీ అని పెట్టి వివిధ రాష్ట్రాల్లో మీటింగులు పెట్టారు. దేశంలో లక్షలాది క్యూసెక్కుల నీరు సముద్రంలో వృధాగా కలిసిపోతుందని వాటిని ఒడిసిపట్టితే దేశానికి మంచి జరుగుతుందని గొప్పగొప్ప మాటలు చెప్పారు. కానీ ఇల్లు సక్కపెట్టలేనోడు కృష్ణానది బేసిక్ సంబంధించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఇచ్చిన జీవోలు సద్వినియోగం చేసుకొని పెద్దమనిషి కేసీఆర్ ఇప్పుడు వాటి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. జూరాల ప్రాజెక్టుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 70 టీఎంసీలకు జీవో ఇచ్చింది నారాయణపేట కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కు సుమారు పది టీఎంసీల కు జీవో ఇచ్చింది అదేవిధంగా ఎస్ ఎల్ బి సి టన్నల్ కూడా 30 టీఎంసీలకు జీవో ఇచ్చింది జూరాల కంటే శ్రీశైలం సుమారు 100 మీటర్ల దిగున ఉన్నప్పటికీ దాని తేడా గమనించకుండా దిగు ప్రాంతంలో మీరు ప్రాజెక్టు కట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఈ జూరాల కింద ఇచ్చిన 70 టీఎంసీలకి క్లియర్ ఎల్లోకేషన్ ఉంది. ఆ 70 టీఎంసీల నీళ్లను సజావుగా మీరు వినియోగించుకొని ఉంటే, హైట్ వేరియేషన్ కలిసి వచ్చేది, 22 రోజులు 37 లిఫ్టుల ఖర్చు కలిసి వచ్చేది, ప్రతి సంవత్సరం కరెంటుకి అయ్యే ఖర్చు కలిసి వచ్చేది ఆయకట్టు కలిసి వచ్చేది.స్వార్థం, స్వలాభం , సొంత ఆస్తులను పెంచుకోవడానికి జూరాల నుంచి నీళ్లు తీసుకోకుండా శ్రీశైలం నుచి తీసుకున్నారు. ఫలితంగా పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు తీరని అన్యాయం చేశారు,ఎస్ ఎల్ బి సి టన్నెల్ పూర్తి చేయకుండా నల్గొండ జిల్లాకు తీరని అన్యాయం చేశారు వారు చేయలేనిది మేము చచూపిస్తున్నామని బాధ, దురద ఆ పార్టీ నాయకులకు ఎక్కువైంది.

# బిఆర్ఎస్ హయాంలోఎపి కృష్ణాజలాల జలదోపిడీ

సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

# పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్ధరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం



మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ కవి అందెశ్రీ కుటుంబానికి అండగా నిలవాలని భావించింది. ఇందులో భాగంగా అందెశ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడానికి వీలుగా 1994 ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, వేతన నిర్మాణ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర శాసన సభలో శనివారం బిల్లు ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సభలో మాట్లాడారు. అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందుకోసం చట్టపరమైన మద్దతు అవసరమని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో 1994పబ్లిక్ సర్వీస్ కమిషన్ చట్టంలోని నిబంధనలు సవరించాల్సి ఉందని తెలిపారు. అందె శ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడం కోసం చేసిన సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టామని వెల్లడించారు. 1994 చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం 7991 మంది తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామని తెలిపారు. అందులో కొందరు ఉద్యోగులు కోర్టుకు వెళ్లి గతం నుంచి రెగ్యులరైజ్ చేయాలని ఆర్డర్ తెచ్చారని ప్రస్తావించారు మల్లు భట్టి విక్రమార్క. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 573/225, 1.1.1995కి ఇది విరుద్ధమని చెప్పుకొచ్చారు. వెనుక తేదీ నుంచి రెగ్యులరైజ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై రూ.20వేల కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు. ఏపీలో ఇలాంటి సమస్య వచ్చినప్పుడు ప్రాస్పెక్టివ్‌గా చట్ట సవరణ చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం 25.11.2025న ప్రాస్పెక్టివ్ రెగ్యులరైజేషన్ కోసం ఆర్డినెన్స్ 88 తెచ్చిందని తెలిపారు. ఈ ఆర్డినెన్సును బిల్ నంబర్ 7ద్వారా సభ ఆమోదం కోరుతున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.




# రాష్ట్రపతి నిలయంలో ప్రారంభమైన ఉద్యాన్ ఉత్సవ్ 2026

**హైదరాబాద్ వెలుతురు 3 జనవరి 2026:** 'ప్రజా భాగస్వామ్యం, సుస్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించనున్న ఉద్యాన్ ఉత్సవ్ 2026గౌరవనీయులైన భారత రాష్ట్రపతి శీతాకాల విడిది కేంద్రమైన రాష్ట్రపతి నిలయంలో 2026 జనవరి 3 నుంచి జనవరి 11 వరకు 'ఉద్యాన్ ఉత్సవ్ 2026' జరగనుంది. పర్యావరణ అవగాహన, ప్రజా భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు చర్యల్లో భాగంగా ఈ రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వ్యవసాయంలో పెరుగుతున్న మహిళల నాయకత్వానికి ప్రతీకగా శ్రీమతి సీహెచ్. సృజన, శ్రీమతి కోసిరెడ్డి లావణ్య రమణారెడ్డి అనే ఇద్దరు అభ్యుదయ మహిళా రైతులు ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 'మేనేజ్' డైరెక్టర్ జనరల్ ఐపీఓఎస్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్, రాష్ట్రపతి భవన్ ప్రజా సంబంధాల అధికారి శ్రీ కుమార్ సమరేష్, రాష్ట్రపతి కార్యాలయం అధికారి డాక్టర్ కే. రజనీ ప్రియ, 'మేనేజ్' డైరెక్టర్ డాక్టర్ శాలేంద్ర హాజరయ్యారు. 'మేనేజ్'



సహకారంతో వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రాష్ట్రపతి ప్రాంగణాలను ప్రజా భాగస్వామ్యం, పర్యావరణ స్పృహకు శక్తిమంతమైన కేంద్రాలుగా మార్చాలనే గౌరవనీయులైన భారత రాష్ట్రపతి దార్శనికతకు అనుగుణంగా 'ఉద్యాన్ ఉత్సవ్ 2026' నిర్వహిస్తున్నారు. వ్యవసాయ ఆవిష్కరణలు, వ్యవస్థాపకత, విలువ జోడింపు కోసం ఒక సమగ్ర వేదికను అందిస్తూ సుమారు 120 మంది ప్రదర్శనకారులతో కూడిన 50 థిమాటిక్ స్టాల్స్ ఈ ఉత్సవంలో ఉన్నాయి. 59 రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీఓ) ఉత్పత్తులతో ప్రజలను నేరుగా అనుసంధానించే 'ఫామ్-టు-ఎంటర్‌ప్రైజ్ జోన్'.. నర్సరీ మొక్కలు, జీవ ముడి పదార్థాలను అందించే 'ప్లాంట్ అండ్ ప్రొడ్యూస్ జోన్'.. గిరిజన హస్తకళలు, జీఐ-ట్యాగ్ ఉన్న ఉత్పత్తులు- సేంద్రీయ ఉత్పత్తులను ప్రదర్శించే 'ఎకో బజార్', పోషక విలువలు గల ఉత్పత్తులను ప్రోత్సహించే 'మిల్లెట్ మండి, అంకుర హబ్'.. అధునాతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించే 'హరిత విజ్ఞాన కేంద్రం' వంటివి ఇక్కడి ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వచ్చే తొమ్మిది రోజులు (2026 జనవరి 3 - 11) ఉదయం 10:00 గంటల నుంచి రాత్రి 8:00 గంటల వరకు ఉద్యాన్ ఉత్సవ్- 2026ను ప్రజలు ఉచితంగా సందర్శించవచ్చు. ఇక్కడ అన్ని ప్రాంతాల నుంచి పాఠశాల విద్యార్థులు, ప్రజలు, అభ్యుదయ రైతులు, ఇతర భాగస్వాములు ప్రారంభోత్సవంలో ఉత్సహంగా పాల్గొన్నారు.

# కాలుష్య పరిశ్రమలపై గట్టి చర్యలు

**- మంత్రి కొండా సురేఖ వెల్లడి**

**హైదరాబాద్,జనవరి3( వెలుతురు):** చౌటుప్పల్ ప్రాంతంలో పలు ఫార్మా కంపెనీలు కాలుష్యకారకంగా మారుతున్న క్రమంలో నిబంధనలు ఉల్లంఘించిన పరిశ్రమలపై కాలుష్య నియంత్రణ మండలి గట్టి చర్యలు తీసుకుంటోందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. చౌటుప్పల్‌లో 8 పరిశ్రమలకు జరిమానా విధించామన్నారు. మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భహంగా మాట్లాడుతూ...భువనగిరి ప్రాంతంలో 18 పరిశ్రమలకు నోటీసులు ఇచ్చామని, ఎక్కడైనా పరిశ్రమలు వాతావరణాన్ని కలుషితం చేస్తుంటే తమకు ఫిర్యాదు చేయొచ్చని సురేఖ తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. కొండగట్టు, వేములవాడ తదితర ఆలయాలను తీర్చిదిద్దుతున్నామని, మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని తమ సర్కారు హయాంలో అభివృద్ధి చేయడం అదృష్టంగా భావిస్తున్నానని సురేఖ అన్నారు. చౌటుప్పల్‌లో పారిశ్రామిక కాలుష్యంపై సీపీఐ సభ్యుడు నెల్లికంటి సత్యం, కొండగట్టు ఆలయాభివృద్ధిపై భారాస సభ్యుడు ఎల్.రమణ ప్రశ్నించగా.. మంత్రి ఈ మేరకు స్పందించారు. ఇకపోతే ప్రత్యేక ప్రస్తావనల కింద సభ్యులు పలు ప్రశ్నలు అడిగారు. మత్స్య సహకార సంఘాలకు క్రమం తప్పకుండా ఎన్నికలు జరపాలని భారాస సభ్యుడు బండా ప్రకాశ్ కోరారు. యాదాద్రి ఆలయ నిర్మాణంలో అవినీతి జరిగిందని.. దీనిపై సిట్టింగ్ జడ్జి లేదా సభా సంఘంతో విచారణ జరిపించాలని తీన్మార్ మల్లన్న కోరారు. మోడల్ పాఠశాలల ఉపాధ్యాయులకు ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని భాజపా సభ్యుడు మల్క కొమరయ్య విన్నవించారు. ఎంఐఎం సభ్యుడు ఎఫెండీ, భారాస సభ్యులు వాణీదేవి, నవీన్ తదితరులు అడిగిన ప్రశ్నలను నోట్ చేసుకున్నామని మంత్రి వివేక్ తెలిపారు.

# సంపాదకీయం.. పులులతోనే అడవులకు మనుగడ !

పర్యావరణానికి పులలకు అవినాభావ సంబంధం ఉంది. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతిని విధ్వంసం చేస్తున్న ప్రజలు అడవులను, కొండలను ధ్వంసం చేయడంతో అక్కడక్కడా ఉన్న పులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి అంటూ పరుగెడుతున్నాయి. అడవులు చక్కగా ఉన్నంత కాలం అవి అక్కడే మనగుడ సాగించాయి. ఒక్క పులులే కాదు. సమస్య జంతుజాలంనకు అడవులే ఆవాసం. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరు కోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుషలను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. మనుషులపై పడి కరుస్తున్నాయి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారాం పెరిగింది. అటవీ అధికారుల లెక్కల ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి,



మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడోబాలో పులుల సంతతి పెరిగిపోవడం.. అంతర్గత సంఘర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగుపెడుతున్నాయని, అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. పులుల సంచారం పెరగడంతో వీటు అప్రమత్తం అయ్యారు. స్థానికులు, వేటగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉండడంతో ప్రత్యేక బృందాల ద్వారా గస్తీ కాస్తున్నారు. సోమశిల పరిధిలో ఓ పులి సంచారంతో యంగంపల్లితండా దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ వైపు నుంచి కృష్ణా నదిని ఈదుకుంటూ వచ్చిన ఓ పెద్దపులి తమ ప్రాంతంలో సంచరిస్తోందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తుల సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టగా.. వ్యవసాయ పొలాల్లో పులి పాదముద్రలు కనిపించాయి. ఇకపోతే ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రకాశం జిల్లాలో ఓ పులి మృత్యువాత పడింది. సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ఒకటో రెండో పులులను కాపాడేందుకే అష్టకష్టాలు పడ్డ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్‌లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలికలను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి పులులు తెలంగాణ వైపు క్యూ కడుతున్నాయి. అక్కడి టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ ప్రాణహిత నది దాటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ సీజన్‌లో తాడోబా నుంచి సుమారు 3-4 పులులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని, దీంతో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ ప్రాంతాలు ఇప్పుడు 'టైగర్ జోన్'గా మారిపోయిందని చెప్తున్నారు. కాగా ఈ పులుల్లో కొన్ని వెనక్కి వెళ్లిపోతుండగా, మరికొన్ని తిర్యాణి, పెంచికల్‌పేట రేంజ్‌లలో ఆవాసం కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి వస్తున్న పులులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ నుంచి మొదలైన ఓ టైగర్ జర్నీ మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల మీదుగా సాగి సిద్దిపేట జిల్లాలోకి చేరింది. తొగుట, మిరుదొడ్డి, కొండాపూర్ మండలాల్లో పులి పాదముద్రలు కనిపించాయని, సిద్దిపేట పట్టణానికి దగ్గరగా కూడా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సిద్దిపేట జిల్లాలో పులి కనిపించడం ఇదే తొలిసారి. కొత్త ఆవాసం కోసమో.. తోడు కోసమో ఈ పులి దాదాపు 300 కిలోమీటర్లకుపైగా నడిచి ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. ఈ పులి రాష్ట్రంలోని 14 జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలోనూ పులి సంచారం కలవరపెడుతోంది. ఇటీవల భూపాలపల్లి అడవి నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టు స్థానికులు చెబుతున్నారు. ములుగు,అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో పులి పాదముద్రలను గుర్తించారు.

## పులుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

**- వేటగాళ్లు ఉచ్చు బిగించకుండా చర్యలు**

**- అటవీ అధికారుల హెచ్చరికలు బేఖాతరు**



**ఆదిలాబాద్, జనవరి3( వెలుతురు):**

ప్రకృతిని పరిరక్షించుకునే క్రమంలో పులులను కూడా కాపాడుకోవాల్సి ఉంది. ఈ జాతని మనుగడ సాగించేలా పరిస్థితులు కల్పించాలి. పులులను ఉచ్చులో పడేసి చంపడం, కరెంట్ తీగల పెట్టడం లాంటి చర్యలు తీవ్రంగా పరిగణించాలి. 2016లో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పిన్నారం అడవుల్లో వేటగాళ్ల ఉచ్చుకు మగపులి బలైంది. 2018లో తిప్పేశ్వర్ నుంచి ఆదిలాబాద్, కవ్వాల్ మీదుగా జైపూర్ మండలం శివ్వారం ఫారెస్ట్‌లోకి ప్రవేశించిన టైగర్‌ను కరెంట్‌షాక్‌తో చంపిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. 2014 జనవరిలో కాగజ్‌నగర్ ఫారెస్ట్ రేంజ్‌లోని దరిగాం సమీపంలో కే4, కే15 అనే రెండు పులులు స్థానికుల విషప్రయోగానికి బలయ్యాయి. ఈ ఏడాది కాగజ్‌నగర్ డివిజన్ పెంచికల్‌పేట రేంజ్‌లోని నల్లకుంట అటవీ ప్రాంతంలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఓ పులి చనిపోయింది. అనంతరం దాని చర్మం, గోళ్లు, పండ్లను ఎత్తుకెళ్లారు. దీంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.ఇటీవల రీంనగర్ రూరల్ మండలం బహదూర్‌ఖాన్‌పేట, చామన్‌పేట శివారులో పులి సంచారం కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు పొలం వద్దకు వెళ్లగా.. ఒడ్డుపై జంతువు అడుగులు కనిపించాయి. అటవీశాఖ అధికారులు పొలం వద్దకు చేరుకొని అడుగుల గుర్తులు పులివేనని నిర్ధారించారు.బహదూర్‌ఖాన్‌పేటలోని ఓ మామిడితోటలో సైతం పులి అడుగులను గుర్తించారు. పులి సంచారంతో చామన్‌పల్లి, వెదురుగట్ట, చర్లబూత్కుర్, కొండాపూర్, ఐతరాజుపల్లి గ్రామాల ప్రజలు రాత్రి వేళ బయట తిరగొద్దని ఫారెస్ట్ ఆఫీసర్లు హెచ్చరించారు. ములుగు జిల్లా ప్రజలను పెద్ద పులులు కలవరపెడుతున్నాయి. రెండు రోజుల కింద మగ పులి, తాజాగా ఆడ పులి సంచారంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అబ్బాపూర్ శివారు పంట పొలాల్లో పులి పాదముద్రలు గుర్తించినట్లు ఆఫీసర్లు తెలిపారు. మగపులి పందికుంట రేంజ్‌నుంతి సర్వీపూర్ మీదుగా వైల్డ్ లైఫ్ అటవీ ప్రాంతంలోకి వెళ్లిందని, సోమవారం వచ్చింది ఆడ పులి అని రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ తెలిపారు. పులుల సంచారంతో ములుగు, జాకారం, అబ్బాపూర్, పందికుంట గ్రామాల ప్రజలు, రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## కేటీఆర్ ను కాదని....

**హైదరాబాద్, జనవరి3( వెలుతురు):**

తెలంగాణలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి.. తొలి రోజు సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు.. సంతకం పెట్టి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావును నియమించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి కూడా డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా కేసీఆర్ అవకాశం కల్పించారు. శాసనమండలిలో భారత రాష్ట్ర సమితి తరపున డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు.. విప్ గా దేశపతి శ్రీనివాస్ ను నియమించారు. భారత రాష్ట్ర సమితి తరపున ఫ్లోర్ లీడర్ గా మండలిలో సిరికొండ మధుసూదనాచారి కొనసాగుతారు.తాజా నియామకాలలో కెసిఆర్ తన కుమారుడు కేటీఆర్ ను ప్రస్తావించలేదు. పార్టీ వ్యవహారాలను కేటీఆర్ నిర్వహిస్తున్నప్పటికీ.. కెసిఆర్ ఆయన పనితీరు పట్ల అంత సుముఖంగా లేరని కొంతకాలంగా విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ



విశ్లేషకులు కూడా ఇదే మాట అంటున్నారు. గులాబీ పార్టీ పెద్దతో సన్నిహితంగా ఉండే కొంతమంది వ్యక్తులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ కంటే కూడా పార్టీని హరీష్ రావు సమర్థవంతంగా నడిపించగలుగుతారని.. ఈ విషయం కెసిఆర్ కు గతంలో తెలుసని.. పుత్ర ప్రేమ వల్ల ఆయన కొంతకాలంగా పార్టీ పెత్తనం మొత్తం కేటీఆర్ కు అప్పగించారని.. అయితే తన అంచనాలకు మించిన స్థాయిలో కేటీఆర్ పనిచేయలేకపోతున్నారని.. అందువల్లే శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావుకు అవకాశం కల్పించారని ప్రచారం జరుగుతోంది.హరీష్ రావు ను డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియమించిన తర్వాత అసెంబ్లీలో పార్టీ వైఖరిని మరింత బలోపేతం చేస్తుందని గులాబీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. శాసనసభలో వ్యూహాలను అమలు చేయడంలో కేటీఆర్ కంటే కూడా హరీష్ రావు మెరుగ్గా పనిచేస్తారని ప్రచారం జరుగుతోంది. హరీష్ రావు కు బాధ్యతలు అప్పగించడం ద్వారా శాసనసభలో పార్టీ పనితీరు మెరుగుపడుతుందని.. బలమైన ప్రతిపక్షంగా భారత రాష్ట్ర సమితి తన పాత్రను పోషిస్తుందని.. గులాబీ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.. ఇటీవల కాలంలో కవిత కూడా పార్టీని హైజాక్ చేసే కుట్ర హరీష్ రావు అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఆమె ఆరోపణలకు తగ్గట్టుగానే కేసీఆర్ శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాధ్యతను హరీష్ రావుకు అప్పగించారు. ఈ ప్రకారం కేటీఆర్ ను కెసిఆర్ పక్కన పెట్టినట్టేనా? త్వరలోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యత కూడా హరీష్ రావుకు అప్పగిస్తారా? అనే ప్రశ్నలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై గులాబీ నాయకులు ఇంతవరకు పెదవి విప్పలేదు.

# మున్సిపల్స్ లో కాంగ్రెస్ పాచికలు

**హైదరాబాద్, జనవరి3( వెలుతురు):**

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ దుమ్మురేపింది. కనివిని ఎరుగని స్థాయిలో స్థానాలను సంపాదించి సరికొత్త రికార్డు సృష్టించింది. వాస్తవానికి గులాబీ పార్టీ గట్టి పోటీ ఇస్తుంది అనుకున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి కనిపించలేదు. సొంత మీడియాలో డబ్బాలు కొట్టుకున్నప్పటికీ.. గులాబీ పార్టీ చెప్పుకునే స్థాయిలో మాత్రమే స్థానాలను సంపాదించుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 స్థానాలకు పరిమితమైన ఆ పార్టీ.. పంచాయతీ ఎన్నికల్లో కాస్త బెటర్ పెర్ఫార్మన్స్ కనపరిచింది.పంచాయతీ ఎన్నికల్లో సాధించిన ఉత్సాహం నేపథ్యంలో.. ఇప్పుడు ప్రభుత్వం పురపాలక ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో మొత్తం 117 మున్సిపాలిటీలు.. ఆరు కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి ఐదున మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అన్ని పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. పదవ తేదీన వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రదర్శించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,996 వార్డుల ఓటర్ల జాబితా ఎన్నికల సంఘానికి చేరుకుంది. అంతేకాదు మంగళవారం మున్సిపాలిటీల వారిగా పోలీస్ స్టేషన్ల పేర్లను కూడా ప్రకటించింది. జనవరి




1న వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రకటించి.. ఆ తర్వాత అభ్యంతరాలు స్వీకరిస్తుంది.2019 మున్సిపల్ ఆక్ట్ ప్రకారం ఎన్నికల నిర్వహించబోతున్నారు. 2025 అక్టోబర్ 1 నాటికి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా నమోదు చేసిన ఓటర్ల జాబితాను అనుసరించి.. పురపాలకాలు, నగర పాలకాలలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు.. ఇతర కార్పొరేషన్లు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమయ్యాయి. దీంతో ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక శాఖ పరిధిలో ఉన్న 124 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గానికి ఫిబ్రవరి వరకు గడువు ఉంది. ఖమ్మం, వరంగల్ నగర పాలకాలు, నకిరేకల్, జడ్చర్ల, అచ్చంపేట, సిద్దిపేట, కొత్తూరు వంటి మున్సిపాలిటీలకు ఫిబ్రవరి వరకు పాలకవర్గాలకు గడువు ఉంది.పంచాయతీ ఎన్నికల మాదిరిగానే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా సత్తా చూపించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందువల్లే ఆయా పురపాలకాల పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేసింది. కీలకమైన నాయకులను పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నాలను మొదలుపెట్టింది. మరోవైపు గులాబీ పార్టీ కూడా గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది.. ఇక పంచాయతీ ఎన్నికల్లో కమలం పార్టీ తన స్థాయికి తగ్గట్టుగా ఫలితాలు అందుకోలేకపోయినప్పటికీ.. పురపాలకాలలో సత్తా చూపించాలని భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించింది. అయితే ఈసారి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరింత విస్తరించిన నేపథ్యంలో. మెరుగైన ఫలితాలు సాధించాలని బిజెపి నాయకులు భావిస్తున్నారు.

## ఎన్నికలకు ముందే మహాయతి దూకుడు

**- పురపోరులో 68 స్థానాలు చిక్కించుకున్న కూటమి**



**ముంబై,జనవరి3( వెలుతురు):**

మహారాష్ట్ర పురపోరులో.. అధికార ప్రభుత్వం విజయకేతనం ఎగురవేసింది. పోలింగ్‌కు ముందే భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి పలు స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికలు లేకుండానే 68 స్థానాల్లో ఈ కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. ఈ క్రమంలో ప్రత్యర్థి పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ నుంచి వైదొలిగారు. దీంతో పలు స్థానాల్లో పోటీ లేకుండానే విజయం లభించింది. ఇందులో భాజపా 44, ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన పార్టీకి 22, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ రెండు స్థానాలు గెలుచుకున్నాయి. ఈ ఏకగ్రీవ విజయాలపై అధికార ప్రభుత్వం ఆనందం వ్యక్తంచేసింది. ఈ విజయాలపై శివసేన పార్టీ (ఉద్ధవ్ ఠాక్రే) స్పందిస్తూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి కేంద్ర సంస్థలను అడ్డుగా పెట్టుకొని ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరించడం, లంచం ఇవ్వడంతో ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కారని ఆరోపించింది. ఇక, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న ఎన్నికలు జరగనున్నాయి.

## సమిష్టి కృషితో సమస్యల పరిష్కారం

**- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు**
**కొలిపాక సాగర్, ఆకుల సతీష్**

**పెద్దపల్లి జనవరి3( వెలుతురు):**

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ గుమస్తా సంఘం నూతన కార్యవర్గాన్ని మార్కెట్ యార్డు ఆవరణలో జరిగిన ప్రత్యేక సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స భ్యులందరి ఏకాభిప్రాయం మేరకు కొత్త కార్యవర్గాన్ని ప్రకటించుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాజీ ఏఎంసీ చైర్మన్ జడల సురేందర్, గంట శ్రీనివాస్, కాసనగొట్టు రత్నాకర్, అధ్యక్షులుగా కొలిపాక సాగర్, ఉపాధ్యక్షులు గా నర్ల గోపాల్ యాదవ్, నలువాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల సతీష్, కోశాధికారిగా రేచవేణి ఓదెలు తో పాటు, కార్యవర్గ సభ్యులుగా మొహమ్మద్ అలీ, రావుల గోపీ, పెరుక రాజేందర్, జక్కుల రాజేశం, తౌట తిరుపతి, గణబోయిన మల్లి కార్జున్ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ గుమస్తా సంఘం లక్ష్యాలు, భవిష్యత్తు కార్యాచరణ వివరించారు. గుమస్తాలందరి సమస్యల పరిష్కారం కోసం, అలాగే సంఘం అభివృద్ధి కోసం నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

గుమస్తాల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామ ని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు గుమస్తా సంఘ సభ్యులు, నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. కొత్త నాయకులకు పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన నాయకత్వం ఆధ్వర్యంలో గుమస్తా సంఘం మరింత బలోపేతం అవుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

https://epaper.velthuru.com

# నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...



**కూకట్ పల్లి జనవరి 3 వెలుతురు:**
నూతన సంవత్సరం (2026) సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణతో పాటు పార్టీ సీనియర్ నాయకులు కలిసి మాజీ ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొని మాజీ ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు..




**మేడిపల్లి వెలుతురు జనవరి 03:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ అన్నారు. శనివారం నాడు బోడుప్పల్ సర్కిల్,పీర్జాదిగూడ డివిజన్ ఏఐఎస్ఎఫ్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయి పూలే 195 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరై సావిత్రి భాయి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..స్త్రీ పురుషులు కుల మతాలకు అతీతంగా విద్యను అభ్యసించాలని,సహజమైన హక్కు ఉంటుందని అందుకే అందరూ చదవాలని అందరూ సమానంగా బ్రతకాలనీ అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృ మూర్తి సావిత్రి భాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చిన్న,ఉపాధ్యక్షుడు హరీష్,జిల్లా నాయకులు అరవింద్, క్రిష్ణ, సాయి, రాజు, శృతి, జ్యోతి, ప్రమీల, సుజాత, వెంకట్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి ఫూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానం





**కాప్రా, వెలుతురు జనవరి 03:**
కాప్రా పరిధిలోని ఎం.పి.యు.పి.ఎస్ కాప్రా హెచ్‌డబ్ల్యూ పాఠశాలలో శుక్రవారం సావిత్రీబాయి ఫూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విద్యాభివృద్ధికి సావిత్రీబాయి ఫూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆమె చూపిన మార్గంలో నేటి ఉపాధ్యాయులు విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. మహిళా ఉపాధ్యాయులు విద్యతో పాటు నైతిక విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు, రాఘవేందర్ గౌడ్, వేణుమాధవ్ గార్లు, విద్యార్థులు పాల్గొని సావిత్రీబాయి ఫూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు మంజుల, రమ, సాయి లక్ష్మీ గార్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# స్టడీ టూర్ ఖర్చులపై ద్వంద్వ వైఖరి ఎందుకు?

**- కూకట్పల్లి ఎమ్మెల్యేను ప్రశ్నించిన యుగంధర్ రెడ్డి**

**కూకట్ పల్లి జనవరి 3 వెలుతురు:**
కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలు స్పష్టత లేనివిగా ఉన్నాయని, ఆయనకు విషయం తెలిసే మాట్లాడుతున్నారా? లేక తెలియకనే వ్యాఖ్యలు చేస్తున్నారా? అన్నది ముందుగా తేల్చుకోవాల్సిన అవసరం ఉందని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను నియోజకవర్గ ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలో ఆయనే వివరణ ఇవ్వాలని యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో కార్పొరేటర్లు స్టడీ టూర్ పేరుతో చేసిన ఖర్చులు అప్పట్లో ప్రజాధనం వృథా అయినట్టుగా అనిపించలేదని, కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో కార్పొరేటర్లు స్టడీ టూర్‌కు వెళితే మాత్రం ప్రజాధనం వృథా అవుతోందంటూ విమర్శించడం ఆశ్చర్యకరమని యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇది పూర్తిగా ద్వంద్వ ప్రమాణాల నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రజా ప్రతినిధులు చేసే ప్రతి కార్యక్రమాన్ని రాజకీయ కళ్లతో చూడకుండా, ప్రజలకు ఉపయోగపడే అంశాలుగా పరిశీలించాలని సూచించిన యుగంధర్ రెడ్డి, స్టడీ టూర్లు పాలనలో నూతన అవగాహనకు, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు దోహదపడతాయని తెలిపారు. ఎమ్మెల్యే తమ వ్యాఖ్యలను పున'పరిశీలించి ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన కోరారు.



# నాలా బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు

**- కూల్చివేత- పునర్నిర్మాణం- మళ్లీ కూల్చివేత..**
**కొనసాగుతున్న వివాదం**

**కాప్రా, వెలుతూరు జనవరి 03:**
కాప్రా సర్వే నంబర్ 395 పరిధిలోని నాలా బఫర్ జోన్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారులు మరోసారి చర్యలు చేపట్టారు. బఫర్ జోన్‌లో నిర్మించిన పిల్లర్లను కూల్చినప్పటికీ, వాటిని మళ్లీ పునర్నిర్మించేందుకు ప్రయత్నించడంతో అధికారులు తిరిగి కూల్చివేత చర్యలు చేపట్టడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కాప్రా సాకేత్ ప్రధాన రహదారి పక్కన ఉన్న నాలా సమీపంలో బఫర్ జోన్‌ను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు జరుగుతున్నాయంటూ ఇటీవల పలువురు స్థానికులు అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ ఫిర్యాదుల మేరకు గతంలో జీహెచ్ఎంసీ అధికారులు మూడు అక్రమ పిల్లర్లను కూల్చివేశారు. అయితే, అవే పిల్లర్లను తిరిగి నిర్మిస్తున్న సమయంలో శుక్రవారం మరోసారి రెండు పిల్లర్లను అధికారులు కూల్చివేశారు. చెరువులు, నాలాలు పరిరక్షించాలనే ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా చర్యలు చేపడుతున్న జీహెచ్ఎంసీ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అయితే, బఫర్ జోన్ పరిధి ఎంతవరకు ఉందన్న విషయం ఇప్పటివరకు నోటిమాటకే





పరిమితమై ఉండటం గమనార్హం. ఇరిగేషన్, హైడ్రా అధికారులు స్పందించి నాలా బఫర్ జోన్ పరిధిని స్పష్టంగా మార్కింగ్ చేసి, లిఖితపూర్వకంగా వెల్లడిస్తే ఈ తరహా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక మరోవైపు, బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేయవద్దని అధికారులు హెచ్చరించినప్పటికీ, నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లు, సంబంధిత వ్యక్తులపై ఇప్పటివరకు కేసులు నమోదు కాకపోవడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఇరిగేషన్, హైడ్రా అధికారుల తక్షణ స్పందన అవసరమని పలువురు కోరుతున్నారు.

# కుషాయిగూడనేరేడ్మెట్ పోలీసుల సంయుక్త వాహన తనిఖీలు







**కుషాయిగూడ, జనవరి 3 వెలుతురు:**
కుషాయిగూడ మరియు నేరేడ్మెట్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో సైనిక్‌పురి ఎక్స్ రోడ్ వద్ద బుధవారం సాయంత్రం విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ తనిఖీల్లో మొత్తం 25 మంది పోలీసులు పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, బీమా పత్రాలు సహా ఇతర అవసరమైన పత్రాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు.

సరైన పత్రాలు లేకుండా నిబంధనలను ఉల్లంఘించిన 15 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా అన్ని చట్టబద్ధమైన పత్రాలు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఇటువంటి వాహన తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# నోముల మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల హాస్టల్లో బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్కులు పంపిణీ

**- విద్యార్థుల భవిష్యత్తు కోసం నావంతు సహాయం సహాయం చేస్తాను**
**- బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి**



**మంచాల వెలుతురు జనవరి 3:**
మంచాల మండలం నోముల గ్రామంలో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల హాస్టల్ లో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాజీ సర్పంచుల ఫోరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బూడిద రామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ పేదరికం నిర్మూలించాలంటే ఒకే ఒక ఆయుధం చదువు ఆ చధువుని జయిస్తే ఈ సొసైటీ లో ఉన్నత స్థాయికి ఎదగలం మీరు మీ తల్లిదండ్రులకు మీరిచ్చే గొప్ప గిఫ్ట్ అవుతుంది మరియు 570 మార్కులు పైచిలుకు వచ్చిన ప్రతి ఒక్క విద్యార్థికి 25,000 వేల రూపాయలు గిఫ్ట్ గాఇస్తానని తెలియజేశారు ఈకార్యక్రమంలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఆరుట్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పున్నం రాము బూడిద చిన్న రాంరెడ్డి ఎండి సద్దాం వేణు రంజిత్ పవన్ రాజు శివ రజనీకాంత్ స్కూల్ ప్రిన్సిపల్ టీచర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది

# ఆరుట్ల గ్రామంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు

**మంచాల వెలుతురు జనవరి 3:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆరుట్ల గ్రామం లోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్ మంచాల మండలం మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి సలాం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జనవరి 3-1831లో మహారాష్ట్ర నైగాన్ 10 మార్చ్1897 ప్లేగువ్యాధితోమరణించారు తొమ్మిది సంవత్సరాల వయసులో జ్యోతిరావు పూలే గారిని వివాహం చేసుకుంది ఈ దంపతులకు సొంత పిల్లలు లేరు 1872లో జస్వంత్ రావు గ్రామీణ కుమారుడుని దత్తత తీసుకున్నారు సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 185 2లో మహిళ సేవ మండల్ అనే మహిళ సంఘాన్ని స్థాపించింది మహాత్మ జ్యోతిరావు పూలే 1990 నవంబర్ 28న మరణించడంతో భారతదేశ చరిత్రలో భర్త చితికి భార్యనిప్పు పెట్టిన ఘటన ఇది తన భర్తతో కలిసి 1848 పూణేలో మొట్టమొదటి గా బాలికల పాఠశాలను ప్రారంభించింది సావిత్రిబాయి పూలే చదువుల తల్లి అస్పృష్టత మహిళలకు



చదువు వద్దని చేసిన ప్రయత్నాలను తిప్పికొట్టి పేదవారి అందరికీ చదువు కోవాలని తనకు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎదురు ఉండి నిలబడి మహిళలకు చదువు విజ్ఞానాన్ని పెంచిన తల్లి అలాంటి తల్లి సావిత్రిబాయి పూలే మహనీయులు జ్యోతిరావు పూలే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఈ సమాజానికి ఎంతో సేవ చేసినటు వంటి మహనీయులు అలాంటి మ హనీయుల బాటలో విద్యార్థి లోకం ప్రయాణించాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ఉపాధ్యాయురాలు స్వప్న వేదేటి భాస్కర్ కాసుల ఆంజనేయులు మంకు మహేష్ కొండిగారి రాములు కంబాలపల్లి శాంత ఏర్పుల స్వప్న మంకు మనోహర తదితరులు పాల్గొ న్నారు

# డ్రగ్స్ తీసుకున్న ఎమ్మెల్యే కుమారుడు

**- పోలీసు తనిఖీల్లో పట్టుబడ్డ సుధీర్ రెడ్డి**

**హైదరాబాద్,జనవరి3( వెలుతురు):**
నగరంలోని నానక్‌రామ్‌గూడలో శనివారం ఈగల్ టీమ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సోదాల్లో బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి డ్రగ్స్ తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో సుధీర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని చెక్ చేశారు. ఈ పరిశీలనలో సుధీర్‌రెడ్డికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. వెంటనే ఆయనని అరెస్ట్ చేసి, డీ-అడిక్షన్ సెంటర్‌కి తరలించారు. సుధీర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం సుధీర్‌రెడ్డిని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఆయనకు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్‌రెడ్డి డ్రగ్స్ కేసు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# ఆరుట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే 195 వ జయంతి వేడుకలు

**- మహిళల చదువు కోసం, వారి హక్కుల కోసం పోరాడిన**
**- ధీరవని తను నేడు స్మరించుకుందాం**
**- ఆరుట్ల గ్రామ సర్పంచ్ మాలిపాటి శోభా కుమార్**

**మంచాల వెలుతురు జనవరి 3:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో సావిత్రి బాయి పూలే 195 జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఈ సందర్భంగా సర్పంచ్ మానిపాటి శోభా కుమార్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సమాజంలో మహిళల విద్యాభివృద్ధికి మరి యుసమాన హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే అన్నారు చదువు అనే ఆయుధంతో మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన ఆమె ఆశయాలను ముందుకు



తీసుకెళ్దాం అజ్ఞానమనే చీకటిని పారద్రోలి ప్రతి మహిళా విద్యావంతురాలు కావాలన్న ఆమె కలను సాకారం చేద్దాం అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ వార్డు సభ్యులు పున్నం రాము కొండిగారి శ్రావణ్ సాతిరి సత్యం మానిపాటి భాను ప్రసాద్ లాలగారి మన్నెమ్మకరోబార్ సాతిరి శంకరయ్యగ్రామ పెద్దలు వెదిరె వెంకటరమణ రెడ్డి బోయిని నరసింహ నవతెలంగాణ రిపోర్టర్ పల్నాటి జగన్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో BRS పార్టీ లో చేరికలు



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 03:**
నకిరేకల్ మండలం మోదినిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, నేడు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు వలిశెట్టి నాగయ్య, కుర్ర పర్శరాములు, చుక్క యల్లయ్య, పేర్ల యల్లయ్య, పేర్ల రవి, పేర్ల మురళి, పేర్ల వెంకటయ్య, పేర్ల శ్రవణ్, పేర్ల సైదులు, బరిశెట్టి సురేష్, బరిశెట్టి సత్యవతి, జెరిపోతుల జానయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**గుండాల జనవరి 3 (వెలుతురు) :**
గుండాల మండలంలో గంగాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈరోజు శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాలి మంజుల ఆంజనేయులు, పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా సమాజంలో విద్య అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివి అని, ముఖ్యంగా బాలికల విద్య కోసం ఆమె ఎదుర్కొన్న కష్టాలు, త్యాగాలు నేటి తరానికి మార్గదర్శకమని, పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజం ముందుకు సాగుతుందని సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో నడుచుకుంటూ, యువత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆకాంక్షించారు. అదేవిధంగా చదువులో రాణించి భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రగిరి వెంకన్న వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్, విలేజి బుక్ కీపర్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, ఆంజనేయులు, శేఖర్, కృష్ణ, విక్రమ్, మహేష్ ,శ్రీకాంత్, రాజు, చంద్రయ్య, ప్రమీల, ఉమారాణి, ఎల్లయ్య , తదితర గ్రామస్తులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# మరిపడిగా గ్రామంలో పారిశుధ్య వారోత్సవాలు




**గుండాల, జనవరి 03 (వెలుతురు):**
మరిపడిగా గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం రోజు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. మరిపడిగా గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ గూడెపు కుమార్, ఉపసర్పంచ్ చొప్పరి సోమయ్య, గ్రామంలో ప్రజా ప్రతినిధులతో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు ప్రభుత్వ కార్యాలయలయాలలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు ఇంటింటికీ తిరిగి ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించారు, . వాటర్ ట్యాంకుల వద్ద పిచ్చి మొక్కలను తొలగించి ,బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల పెరుగుదలను అరికట్టే చర్యలు చేపట్టారు.అలాగే గ్రామపంచాయతీ చుట్టూ ఉన్న మోరీలు,ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు,ఐసిడిఎస్ సిబ్బంది,ఆశా వర్కర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 03:**
సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్ మాట్లాడుతూ కుల వివక్షతకు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర మహిళ, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉపసర్పంచ్ మోటే రమేష్, మండల సీనియర్ నాయకులు వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేశం, ఎండీ అక్రమ్, కొత్తపల్లి అబ్రహం, సాల్వేరు అశోక్, మొహమ్మద్ నాసర్, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, మోటె మహేష్, కొమ్ము రామస్వామి, పల్లపు రవి, అజర్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 03:**
రామన్నపేట ఎంఈఓ గవ్వ. జ్యోతి నీ యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదాద్రి జిల్లా డీఈవో సత్యనారాయణ రామన్నపేట ఎంఈఓ గవ్వ జ్యోతి కి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపినారు.

# క్రీడా దుస్తులు వాటర్ బాటిల్స్ పంపిణీ

## - రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్

**గుండాల జనవరి 03(వెలుతురు):**
గుండాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీమతి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా క్రీడా దుస్తులు వాటర్ బాటిల్స్ ప్రముఖ న్యాయవాది ఎం ఏ రహీం పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలన్నారు.స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి అన్నారు. స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి అందరూ సమానంగా బ్రతకాలిడ అని అనునిత్యం తపించిన




సామాజిక విప్లవ మాతృమూర్తి అన్నారు.నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత గొప్పదినీ ఆమె ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని నాడు ఇదే పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకొని నేడు పోలీసు న్యాయవాది డాక్టరు ఉపాధ్యాయులుగా ఉన్నత శిఖరాలను చేరుకొని ప్రభుత్వ పాఠశాలకు తమ వంతు సహాయం చేస్తున్నారు ప్రభుత్వ పాఠశాలకు ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు అందిస్తామని రానున్న రోజులలో ప్రభుత్వ పదవ తరగతి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన వారికి రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ వారి ఆధ్వర్యంలో నగదు బహుమతి అందిస్తామని విద్యార్థులను ప్రోత్సహించారు

ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ దాసరి జగదీశ్వర్ రోటరీ క్లబ్ అధ్యక్షులు పిన్నపురెడ్డి సుమంత్ రెడ్డి రోటరీ క్లబ్ కార్యదర్శి చిధరకంటి సిద్ధిరాములు బల్సుగురి యాదగిరి ఎంపల్లి బుచ్చిరెడ్డి గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి సద్ది వెంకటరెడ్డి పక్కీరు కొండల్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్

- ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం
- సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి
- సర్పంచ్ పాలకూరి రమాదేవి రమాదేవి నరసింహ గౌడ్
- సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్ దంపతులను సన్మానించిన ఉపాధ్యాయులు

**మునుగోడు వెలుతురు జనవరి 03 :**
అణగారిన జీవితాలకు అక్షరాలను పరిచయం చేసిన అక్షర జ్యోతి సావిత్రిబాయి పూలే అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అన్నారు..మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ......తన భర్తనే గురువుగా మార్చుకొని దేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా ఎదిగారు..ప్రతి ఒక్క విద్యార్థి సావిత్రి బాయిపులే ను ఆదర్శంగా తీసుకొని ,మంచిగా చదివి ఉన్నత






స్థాయిలో ఎదగాలని కోరారు..ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బాలప్రసాద్ ఆధ్వర్యములో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులను పాఠశాల బృందంతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మహిళలకు రావాల్సిన హక్కులకోసం పోరాడిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు.. గొప్ప స్ఫూర్తి ప్రదాత అని గుర్తు తెచ్చారు.సామాజిక సేవకులు లయన్స్ క్లబ్ మునుగోడు సెక్రటరీ పాలకూరి నరసింహ గౌడ్ మాట్లాడుతూ అణగారిన జీవితాలకు అక్షరాలను పరిచయం చేసిన అక్షర జ్యోతి సావిత్రిబాయి పూలే అన్నారు. బడుగుల బ్రతుకులో చైతన్యం నింపిన తేజోమూర్తి అని, గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు.. పాఠశాల అభివృద్ధికి తన వంతు తోడ్పడతానన్నారు.మహిళా ఉపాధ్యాయులు జి గీత వాణి ,యల్ హేమలత ,హీనా కీసర్, జి శైలజ, వీరమల్ల అపర్ణ,భవాని, లక్ష్మీ ప్రసన్న, నవ్య శ్రీ ,పుణ్యావతి, త్రివేణి ,నవ్య లను సర్పంచ్ ఘనంగా సన్మానించారు.అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పందుల ఎల్లమ్మ,వార్డు సభ్యులు భీమనపల్లి పవిత్ర కిరణ్, పందుల రంజిత్, శ్రీరామోజు వెంకటేశ్వర్లు,ఉప్పునూతల శ్రీశైలం, పందుల లింగస్వామి, సద్దల శ్రీశైలం, ఉపాధ్యాయులు కే సత్తిరెడ్డి డి వెంకటేశ్వర్లు,శేఖర్ చంద్రం ,రాజేశ్వర్, ఎండి హసన్ కలీం, రత్నయ్య బాబురావు, ప్రదీప్, విద్యాసాగర్ ,రాజు ,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పల్లివాడ గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించినకంభంపాటి శ్రీనివాసులు గౌడ్సర్పంచ్ పల్లివాడ

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 03:**
మండలం పల్లివాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కామినేని వారి సహకారంతో గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించినారు. అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆమె స్త్రీ విద్య కోసం పోరాటం చేసిన గొప్ప మహిళ అని కుల వివక్షత కోసం పోరాటం చేసిన మహిళని అలాంటి మహనీయురాలి జన్మదినం సందర్భంగా గ్రామంలో ప్రతి ఆడపడుచు ఆరోగ్యంగా ఉండాలని ప్రతి గ్రామ పౌరుడు ఆరోగ్యంగా ఉండాలని మండలంలో పల్లివాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని కామినేని వారి సహకారంతో గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్త్రీ వైద్య నిపుణురాలు ఆర్థోపెడిక్ డాక్టర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సహకారంతో సుమారు 100 మంది గ్రామస్తులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం జరిగినది. వారికి ఎలాంటి సమస్యలున్న వారికి ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పిస్తామని



కామినేని బృందం వారి వైద్యులు తెలపడం చాలా గొప్ప విషయమని గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటే గ్రామం ఆరోగ్య గ్రామంగా ఉంటుందని, గ్రామ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు వారి పరిసరాల పరిశుభ్రతను నీటుగా ఉంచుకోవడం ద్వారా వివిధ రకాల పోషకాహార లోపాలకు గురికాకుండా ఉంటామని తెలిపినారు. గ్రామంలో డిగ్రీ ఇంటర్ ఆపైన చదివిన వారికి రాబోయే రోజుల్లో గ్రంథాలయం ఏర్పాటు చేసి గ్రామంలో విద్యార్థులకు కావలసిన పరీక్షా మెటీరియల్ అందించి గ్రామంలో ఎక్కువ మంది ఉద్యోగస్తులను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామానికి సంబంధించిన వైద్యులు గ్రామ ఆశా వర్కర్స్ గ్రామ పెద్దలు మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు ఉప సర్పంచ్ పావురాల మచ్చ గిరి, కంబాలపల్లి మధు, గట్టు ఉపేందర్, కర్రె లావణ్య, జనపాల కవిత. గ్రామస్తులు కంకణాల రవీందర్ రెడ్డి, మేకల లింగయ్య, కర్రి శ్రీనివాస్, నాంపల్లి నరసింహ, నాంపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 03:**
జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. .ఈ సందర్భంగా మహిళా సాధికారత విభాగం,సామాజిక శాస్త్రాల విభాగాలు, ఎన్ఎస్ఎస్ యూనిట్ -1, యూనిట్ -2 విభాగాల ఆధ్వర్యం లో కళాశాలలో ఏర్పాటు చేసిన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రహత్ ఖానం మాట్లాడుతూ, మహిళలు చదువుకొని సమాజం లో అన్నిరంగాల్లో రాణించాలంటే చదివే ముఖ్యమని భావించి వారి అభ్యున్నతికోసం పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యాబుద్ధులు నేర్పిన సావిత్రిబాయి పూలే గొప్ప మహనీయురాలని, వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, పురుషులతో సమానంగా సమాజంలో గౌరవాన్ని దక్కించుకోవాలని, పేర్కొన్నారు. ఈ




కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ సునీత, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జే.చిన్నబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.అనిత, టి. శ్రీనివాసులు, డాక్టర్ కిషన్,డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య , డాక్టర్ నీలిమ, డాక్టర్ వెంకట్ గౌడ్, డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ రాచమల్ల శ్రీను, డాక్టర్ రవీందర్రావు, అమర్,నరేష్,ఆంజనేయులురాధిక, రవి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సబ్ ఇంజనీర్ నుండి సహాయక ఇంజనీర్ గా స్నేహలత ప్రమోషన్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:**
విద్యుత్ సంస్థ లో 14 సంవత్సరాలుగా సబ్ ఇంజనీర్ గా పని చేసి పదోన్నతి పొంది బి.యన్. రెడ్డి నగర్ సెక్షన్ అఫీసర్ గా ,సహాయక ఇంజనీర్ స్నేహలత గారు పదోన్నతి పొందిన శు భసందర్భంగా తోటి ఉద్యోగుల శుభాకాంక్షలు తెలిపినారు. పట్టుదల, నైపుణ్యం కలిగిబలమైన సంకల్పంతో విధి నిర్వహణ బాధ్యతయుత ప్రజా సేవ లోకి అడుగేడుతున్న శుభ సందర్భంగా అధికారులు అభినందనలు తెలిపినారు.బలానికి, నమ్మకానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీక...మీరు చిరునవ్వు, ధైర్యంతో లక్షల మందికి వినియోగదారుల స్నేహభావంతో & సేవభావం తో ఉండాలని,సమయపాలన, నిబద్ధత, అంకితభావానికి మారు పేరైన స్నేహలత.,నేటి మహిళల యువతకు ఓ ప్రేరణ అని మహిళల ఉద్యోగులు అన్నారు.సరూర్ నగర్ విద్యుత్ ఉద్యోగులు మరియు మహిళల ఉద్యోగులు ,కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు హృదయపూర్వక హర్షం వ్యక్తం చేశారు

# AIITA సంగారెడ్డి జిల్లా క్యాలెండర్2026 ఆవిష్కరణ



**జహీరాబాద్ వెలుతురు జనవరి 03:**
AIITA సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన 2026 సంవత్సరానికి సంబంధించిన జిల్లా క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి ఎస్. వెంకటేశ్వరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ క్యాలెండర్ అత్యంత సమాచారాత్మకంగా ఉందని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి ఎల్. లింబాజీ, వహీద్ పాషా (PGHM, ZPHS ఫసల్వాడి, సంగారెడ్డి), AIITA సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ మొయిజుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఖాజా నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు సయ్యద్ యూసుఫ్, AIITA జహీరాబాద్ కార్యదర్శి సయ్యద్ హాఫీజ్ అలీ, అమ్జద్ అలీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా AIITA జిల్లా అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి జిల్లా విద్యాధికారికి కృతజ్ఞతలు తెలిపారు.

## న్యాయవాదుల సమస్యలపై పనిచేసే మందడం శ్రీనివాసరావును బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిపించాలి

**- పార్థసారథి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**




**భువనగిరి జనవరి 3వెలుతురు:**
న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పనిచేసే మందడపు శ్రీనివాసరావును బార్ కౌన్సిల్ కి ఎన్నుకోవాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి పిలుపునిచ్చారు. శనివారం భువనగిరిలో జిల్లా కమిటీ సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులకు 10,000 ఉపకార వేతనం ఇవ్వాలని ఆయన కోరారు. జిల్లాలోని కోర్టులలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి, అన్ని కోర్టుల కు నూతన భవనాలను వెంటనే నిర్మించాలని ఆయన కోరారు. అలాగే 36 సంవత్సరాలు దాటిన న్యాయవాదులకు ఏలాంటి షరతులు లేకుండా డబ్బులు లేకుండా వెల్ఫేర్ ఫండ్ లో సభ్యత్వం కల్పించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఐ.లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి కుమార్,పాల్వంచ జగతయ్య,బొడ్డు కిషన్, యాదాసు యాదయ్య, భాస్కర్ రెడ్డి,శేక్.హమీద్ పాశ,పిడుగు ఐలయ్య చింతల రాజు తదితరులు పాల్గొన్నారు

## చెంచువాని తండ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు..



**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్. జనవరి 3:**
శనివారం రోజున చెంచువాని తండ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జమదగ్ని అధ్యక్షతన సావిత్రి భాయి పూలే జయంతిని గ్రామ సర్పంచ్ దస్రూ నాయక్ ,వార్డు మెంబర్లు , గ్రామ ప్రజలు,అంగన్వాడీ సిబ్బంది పాల్గొని ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాధికారి కొనమంచిలి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ మన పది తరాల దరిద్రాన్ని పొగట్టేది విద్య మాత్రమేనని అలాంటి విద్యను మహిళలకు అందించడం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన సావిత్రి భాయి పూలేను నిత్యం స్మరించుకోవాలని,మహిళలు చదువుకొని అన్ని రంగాలలో ముందున్నపుడే మనం అభివృద్ధి చెందగలం అని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు ,కొత్త గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు మెంబర్ల బృందాన్ని మండల విద్యాధికారి సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగమల్లు, నాగేశ్వరి గ్రామ పెద్దలు బాలు నాయక్ , వెంకటేశ్వర్లు,రవీందర్,చందర్,కవిత,శ్రీలత ,వరలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

## "లాలగూడ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు"

**- వేడుకల్లో పాల్గొన్న సి ఐ కే.రఘుబాబు, డి ఐ ఎన్ .రామకృష్ణ**



**వెలుతురు సికింద్రాబాద్ ప్రతినిధి/తార్నాక జనవరి 03:**
సికింద్రాబాద్, జనవరి 2న లాలగూడ పోలీస్ స్టేషన్‌లో నూతన సంవత్సరం 2026 సందర్భంగా ఆహ్లాదభరితంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఎంపీఎస్ లా ఛాంబర్స్ నిర్వహించగా, స్థానిక న్యాయవాది అడ్వకేట్ ముహమ్మద్ షాహిద్ అలీ మరియు వారి తండ్రి, తెలంగాణ టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ మరియు కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ మసూద్ అలీ ఆధ్వర్యంలో జరిగింది. వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సీఐ కె.రఘు బాబు, డీఐ ఎన్.రామకృష్ణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. తరువాత అందరూ ఆత్మీయంగా కూర్చొని రుచికరమైన బిర్యానీని ఆరగించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఐ రఘు బాబు గారు, కొత్త సంవత్సరంలో "నేరరహిత సమాజం మా మోటో" అని పేర్కొన్నారు. డీఐ రామకృష్ణ అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. న్యాయం మరియు భద్రతా రక్షకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ వేడుక నిర్వహించినట్లు ఎంపీఎస్ లా ఛాంబర్స్ తెలిపింది,

## ఘనంగా సావిత్రి జ్యోతిరావు పూలే 195వ జయంతి ఉత్సవాలు



**తుర్కయంజాల్ వెలుతురు జనవరి 03:**
రంగారెడ్డి జిల్లా, బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు వడ్డగోని అజయ్ గౌడ్ మరియు తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు మునగపాటి పరమేష్ నేత ఇరువురి ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి జ్యోతిరావు పూలే 195 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్టేట్ సెక్రటరీ శ్రీదేవి రాజు మరియు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ ఎస్ మధుసూదన్ గౌడ్ గారు మున్సిపాలిటీ మరియు జిల్లా మున్సిపాలిటీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# పేదల సొంతింటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:**
పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఈప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శనివారం రోజు జరిగిన 7వ అసెంబ్లీ సమావేశంలో ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ల పేరిట అరాకొరగా ప్రభుత్వ స్థలాలలో లోతట్టు ప్రాంతాలలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేసి ఇస్తే ఇప్పటికి అవి నిరుపయోగంగా ఉన్నాయన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి లో సరైన సదుపాయాలు లేక లోతట్టు ప్రాంతంలో డబుల్ బెడ్రూం ఇల్లు నిర్మించడంతో నిరుపయోగంగా ఉన్నాయి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తుర్కపల్లి మండలం వాసాలమర్రిని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని, ఫామ్ హౌస్ నుండి యాదగిరిగుట్టకు రోడ్డు వేసే క్రమంలో వాసాలమర్రి గ్రామంలో సుమారు వందమంది ఇళ్లను కోల్పోవడం జరిగిందని, వారికి కూడా ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 150 ఇళ్ళను అందించడం జరిగిందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో సుమారు 3700 ఇల్లు ఇచ్చినందుకు ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మొన్న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు నూతనంగా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఆలేరు నియోజకవర్గంలో లో ఎస్సి,ఎస్టీ, మైనార్టీలు, ఎక్కువగా ఉన్న నియోజకవర్గం కావున మరో రెండువేల ఇళ్లను, అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని సంతోషంతో కొంతమంది వారికి ఉన్న స్థలంలో ఇల్లు నిర్మాణ పనులను ప్రారంభించి బేస్మెంట్ ,పిల్లర్ల వరకు నిర్మాణం చేయడం జరిగిందని అవి టెక్నికల్ గా ఫోటో క్యాప్చర్ కాకపోవడంతో వారికి ఇల్లు నిర్మాణం ఆగిపోయిందని దయచేసి అలాంటి వారికి కూడా ఇప్పుడు అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. నిరుపేదలైన వారు కొంతమంది అద్దె ఇళ్లల్లో ఉంటున్న వారి విచారణలో స్లాబ్ ఇళ్లల్లో ఉంటున్నట్టు అధికారుల రిపోర్టు రావడం వల్ల కొంతమందికి ఇల్లు రాలేదని దయచేసి అలాంటివారికి సరైన విచారణ చేసి ఇందిరమ్మ ఇల్లు అందించాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు, మన ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న పథకాల వల్లనే ఆలేరు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 70% సర్పంచులను గెలిపించుకోవడం జరిగిందని ఇందిరమ్మ ఇల్లు అర్హులైన పేదలకు కొంతమందికి ఇచ్చి పేదల సొంతింటి కలను నెరవేర్చాలని కోరారు.

# ఎన్నికల డ్రామాలు మొదలుపెట్టిన ఎంఐఎం పార్టీ....

- కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం ఎన్నికల కోసం కుమ్మక్కయ్యాయి..
- కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి దే
- బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీ పర్వేజ్....



కరీంనగర్ వెలుతురు జనవరి 03:
కరీంనగర్ నగరపాలక సంస్థ ఎన్నికల కోసం ఎంఐఎం డ్రామాలు మొదలుపెట్టిందని , కార్పొరేషన్ ఎన్నికల కోసంకాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం ఎన్నికల కోసం కుమ్మక్కయ్యాయనీబిజెపి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ సమీ పర్వేజ్ ఆరోపించారు. శనివారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధి చెందిందంటే కేంద్ర ప్రభుత్వం నిధులతోనని, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్రమంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తెచ్చిన నిధులతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమైందన్నారు మైనారిటీ డివిజన్ల అభివృద్ధి కూడా బండి సంజయ్ కుమార్ తెచ్చిన నిధులతోనే జరిగిందనే విషయాన్ని మైనార్టీ సమాజం గ్రహించాలన్నారు. కరీంనగర్ రూపురేఖలు మార్చిన ఘనత కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి , పార్లమెంట్ కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కే దక్కుతుందన్నారు. కరీంనగర్ పట్టణంలోని మైనార్టీలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో లబ్ది జరిగిందని., సుకన్య యోజన స్ట్రీట్ వెండర్స్ లోన్స్ ,పీఎంఈజీబీ లోన్స్ , ఉజ్వల యోజన ఇంకా చాలా వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలతో మైనార్టీలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఎన్నికలు రాగానే కొత్త బిచ్చగాళ్లకు పండుగ అన్నట్టు కరీంనగర్లోని కొన్ని రాజకీయ పార్టీల పరిస్థితి ఉందని ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా ఎంఐఎం, కాంగ్రెస్, బిఆర్ఎస్ లు మళ్ళీ మైనార్టీలను మోసం చేయడానికి, మరోసారి ఓటు బ్యాంకుగా వాడుకోవడానికి కుట్రలు చేస్తున్నాయన్నారు. మైనార్టీలను అభివృద్ధి చేయాలనే ఆలోచన ఆ మూడు పార్టీలకు లేదని , ఆ మూడు పార్టీలు మైనార్టీల సంక్షేమం అభివృద్ధి కోసం చేసిందేమీ లేదన్నారు. ఎంఐఎం పార్టీకి ఎన్నికలు వచ్చినప్పుడే మైనార్టీ సమాజం గుర్తుకు వస్తుందని, ఆ తర్వాత వారి కష్టాలను బాధలను. ఏ నాడు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఎంఐఎం ఎప్పుడూ తన రాజకీయ స్వలాభం కోసమే పాకులాడుతుందని, గతంలో టిఆర్ఎస్ తోటి పొత్తు ఉండి మైనార్టీలను మోసం చేసిందని , నేడు కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని అదేవిధంగా మైనార్టీలను మళ్లీ మోసం చేసే ఆలోచన చేస్తుందన్నారు. మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ మోసం చేస్తున్న ఎంఐఎం పార్టీకి జరగబోయే ఎన్నికల్లో మైనార్టీ సమాజం తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కుల మతాలకతీతంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పనిచేస్తుందని , ముఖ్యంగా మైనార్టీ సమాజ అభివృద్ధి సంక్షేమం బిజెపితోనే సాధ్యమైందనే విషయాన్ని మైనార్టీ సమాజం గ్రహించాలన్నారు. మైనార్టీ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తున్న బిజెపికి మైనార్టీలంతా అండగా నిలిచి, జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి దోహదపడాలని ఆయన కోరారు . బిజెపి అభ్యర్థుల గెలుపుతో మైనార్టీ డివిజన్లో అభివృద్ధి మరింత సాధ్యమవుతుందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగురుతుందని, బల్దియా మేయర్ పీఠం కూడా బిజెపి దేనని ఆయన జోస్యం చెప్పారు.

# కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం సిండికేట్

- రజాకర్ వారసుల పార్టీ కి కరీంనగర్ అప్పగించడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం...
- కాంగ్రెస్, బిఆర్ఎస్ ల అండ చూసుకొని కరీంనగర్ కార్పొరేషన్ కోసం ఎంఐఎం పగటి కలలు కంటుంది....
- కరీంనగర్లో రామరాజ్య పాలన తెస్తాం, కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరవేస్తాం...
- బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...



**కరీంనగర్ వెలుతురు జనవరి 03:**
త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం కాంగ్రెస్, బి ఆర్ ఎస్, ఎంఐఎంలు ఒకటయ్యాయని , కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను కైవసం చేసుకోవాలనే ఆలోచనతో ఆ మూడు పార్టీలు లోపాయికారి ఒప్పందాల తో ముందుకు కొనసాగుతున్నాయని , నగరపాలక సంస్థను ఎంఐఎం చేతిలో పెట్టడానికి కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లు రాజకీయాలు చేస్తున్నాయని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆరోపించారు.. శనివారం రోజున కొత్తపల్లీ బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి బోయిన్పల్లి ప్రవీణ్ రావ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్పొరేషన్ ఎన్నిక కోసం బీజేపీ నేతలు అనుసరించాల్సిన విధానంపై ప్రవీణ్ రావు మార్గం నిర్దేశనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రజాకర్ వారసుల పార్టీ కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లఅండ చూసుకొని కరీంనగర్ కార్పొరేషన్ కైవసం చేసుకుంటామని పగటి కలలు కంటుందని ఎద్దేవా చేశారు. దశాబ్ద కాలంగా కరీంనగర్లో ఎంఐ ఎం కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని , అలాంటి పార్టీ నేడు కరీంనగర్ కార్పొరేషన్ను కైవసం చేసుకుంటామని ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నాటి పాత మిత్రులు బి ఆర్ ఎస్, నేటి కొత్త మిత్రులు కాంగ్రెస్ తో కలిసి , లోపాయికారి కారి ఒప్పందాలతో కార్పొరేషన్ ఎన్నికల కు వెళ్లే ఆలోచనలో ఎంఐఎం ఉందన్నారు. కరీంనగర్ పట్టణ ప్రజలు ఎంతో చైతన్యవంతులని , కాంగ్రెస్ , బిఆర్ఎస్ , ఎంఐఎంల రాజకీయ డ్రామాలను గమనిస్తున్నారని, ఎన్నికల్లో ఆ పార్టీలకు తగిన గుణపాఠం తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. కరీంనగర్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని, స్మార్ట్ సిటీతో కరీంనగర్ రూపురేఖలు మార్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేసిన కృషి కారణంగా వందల కోట్ల నిధులతో కరీంనగర్ పట్టణ రూపురేఖలు మారాయన్నారు. కరీంనగర్ లో రామరాజ్య పాలన తెస్తాం. కరీంనగర్ బల్దియా పై కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మహేంద్ర కంపెనీ సెలవుల పట్టికలో హిందూ పండుగలకు వివక్ష

### బిజెపి జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ నిరసన...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 03:**
మహేంద్ర అండ్ మహేంద్ర కంపెనీ యాజమాన్యం ప్రకటించిన 2026 క్యాలెండర్ ఇయర్ సెలవుల పట్టికపై బిజెపి జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కంపెనీ విడుదల చేసిన సెలవుల జాబితాలో హిందూ పండుగలకు తక్కువ ప్రాధాన్యత ఇవ్వడం చూస్తుంటే, యాజమాన్యం హిందూ ధర్మం పట్ల వివక్ష చూపుతోందని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ క్రింది అంశాలను లేవనెత్తారు.

### సనాతన ధర్మంపై దాడి:

సనాతన హిందూ ధర్మంలో ప్రకృతిని, దైవాన్ని ఆరాధించే అనేక పండుగలు ఉన్నాయని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ఆ పండుగల ప్రాముఖ్యతను గుర్తించి అధికారిక సెలవులు ప్రకటిస్తాయని ఆయన గుర్తు చేశారు. కానీ మహేంద్ర కంపెనీ యాజమాన్యం మాత్రం ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు.

### కుహనా సెక్యులరిజం:

కొంతమందిని సంతృప్తి పరిచేందుకు, కుహనా సెక్యులర్ వాదుల మెప్పు పొందేందుకే యాజమాన్యం ఇటువంటి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన ఆరోపించారు.

### కార్మికుల మనోభావాలు:

కంపెనీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే కార్మికుల ధార్మిక భావాలను గౌరవించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని, సెలవుల విషయంలో కోత విధించడం కార్మికులను అవమానించడమేనని పేర్కొన్నారు. యాజమాన్యం వెంటనే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే విధంగానే అన్ని ప్రధాన హిందూ పండుగలకు మహేంద్ర కంపెనీ కూడా సెలవులు ప్రకటించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. తక్షణమే సెలవుల పట్టికను సవరించకపోతే, హిందూ సమాజం మరియు కార్మికులతో కలిసి మహేంద్ర కంపెనీ గేటు ముందు భారీ ఎత్తున "ఉద్యమం" చేపడతామని ఆయన హెచ్చరించారు.

## రంజోల్ గ్రామ రైతు వేదికలో మామిడి రైతులకు విస్తృత అవగాహన సదస్సు

**- ముఖ్య అతిథిగా హాజరైన పరిశ్రమల అధికారి సోమేశ్వరరావు...**





**జహీరాబాద్ వెలుతురు జనవరి 03:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామ రైతు వేదికలో ఉద్యాన శాఖ జహీరాబాద్ ఆధ్వర్యంలో ఉద్యాన అధికారి సిహెచ్ పండరి నేతృత్వంలో మామిడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి సోమేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మామిడి సాగుకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు, ఆధునిక పెంపకం పద్ధతులు, దిగుబడి పెంపు మార్గాలు, పంటకు వచ్చే తెగుళు పురుగులు మరియు వాటి నివారణ చర్యలపై రైతులకు విస్తృతంగా వివరించారు. అనంతరం ఉద్యాన అధికారి సిహెచ్ పండరి మామిడి పండ్లకు కవర్లు వేసే స్కీమ్ గురించి వివరించి, ఈ విధానం ద్వారా పండ్ల నాణ్యత పెరగడంతో పాటు మార్కెట్‌లో మంచి ధర లభిస్తుందని తెలిపారు. డీడీ కేవీకే శాస్త్రవేత్త స్నేహలత మామిడి పంటలో ప్రధానంగా ఎదురయ్యే తెగుళ్లు, పురుగులు, వాటి నియంత్రణకు అవసరమైన మందులు మరియు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. జహీరాబాద్ ఏడీఏ బిక్షపతి మామిడి సాగు ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందవచ్చని సూచించారు.సదస్సు అనంతరం సుభాష్ రెడ్డి మామిడి తోటను అధికారులు సందర్శించి, ప్రత్యక్షంగా పంట స్థితిగతులు, తెగుళ్ల నియంత్రణ మరియు సాగు విధానాలపై రైతులకు పలు సూచనలు అందించారు. డ్రిప్ ఇరిగేషన్ ప్రతినిధులు ఈపిసి స్వామి, అనిల్ లు నీటి వినియోగ సమర్థతపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారి విట్టల్, ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్రూప్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి సహా సుమారు 75 మంది మామిడి రైతులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## శోభాయమానంగా భవాని మాత మహాయజ్ఞం





**జహీరాబాద్ వెలుతురు జనవరి 03:**
లోకకల్యాణార్థం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని హోతి (కె) శివారులో ఉన్న సత్వార్ గుండెరావు జామతోటలో వెలసిన శ్రీ భవాని మాతమహేశ్వరి మాత ఆలయంలో శనివారం భవాని మాత మహాయజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవోపేతంగా నిర్వహించారు. పుష్యమాస శుద్ధ పౌర్ణమి శుభ సందర్భాన్ని పురస్కరించుకుని కుటుంబల్ ఆయి సంకల్పంతో ఈ మహాయజ్ఞాన్ని నిర్వహించారు.స్థానిక వేదబ్రాహ్మణోత్తములు శ్రీ వేణు భట్ మహారాజ్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణలతో యజ్ఞ క్రతువులు సాగాయి. ఆలయ పూజారులు శ్రీమంత్, జగదాంబల ఆధ్వర్యంలో అగ్నిహోత్రం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించగా, ఆలయం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. యజ్ఞానంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు మహా అన్నప్రసాదాన్ని విస్తృతంగా పంపిణీ చేశారు. ఈ మహాయజ్ఞ కార్యక్రమంలో శివాజీ జాదవ్, పద్మశాలి సంఘం స్థానిక అధ్యక్షులు గడ్డం జనార్దన్, అప్పం ప్రభు, దార మధు, ఎన్నం రఘు, బెజగం సత్యనారాయణ, హరిపాల్, లక్ష్మయ్య, నాగరాజ్, సంతోష్, నర్సింహారెడ్డి, తాండూర్ హరి, మెదక్ సుధాకర్, మాణిక్యం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని యజ్ఞ క్రతువులను దర్శించి దైవ కృపను పొందారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన ఘనత సవిత్రిబాయి పూలే కె దక్కింది

**- ఎంపిపిఎల్ రంజోల్ లో జరిగిన జయంతి వేడుకల్లో హెచ్ఎం పి జగదీశ్వరయ్య...**





**జహీరాబాద్ వెలుతురు జనవరి 03:**
సావిత్రిబాయి పూలే భారతదేశంలో సామాజిక సంస్కరణల మార్గదర్శకులు, ముఖ్యంగా మహిళలు, అణగారిన కులాల విద్య మరియు సమానత్వం కోసం పోరాడారని, 1848 సంవత్సరంలో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాల ప్రారంభించారని, అనంతరం సత్యశోధక్ సమాజ్ స్థాపించారని, కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసి, సావిత్రిబాయి భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందార ఎంపీపీఎస్ రంజోల్ ప్రధాన ఉపాధ్యాయులు పెందోట జగదీశ్వరయ్య అన్నారు. శనివారం నాడు పట్టణంలోని ప్రాథమిక పాఠశాల రంజోల్ లో శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతిని హెచ్ఎం ఘనంగా నిర్వహించడం జరిగింది. పూలే గారి జీవిత చరిత్ర పాట రూపంలో చిన్నారులు చక్కటి నృత్యం చేసి అందరిని ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. జగదీశ్వరయ్య, ఉపాధ్యాయులు అఖిల్ అహ్మద్, సయ్యద్ హఫీజ్, వీణకుమారి, మంజుల, శకుంతల, సబిహా బేగం, శహిస్త రూహి, స్వప్న జ్యోతి ఉపాధ్యాయిని లను మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## కాలుష్య పరిశ్రమ వద్దు మల్గి గ్రామంలో ప్రజల ఘాటైన అభ్యంతరం

**- ప్రాణాలకు ముప్పుగా మారనున్న రసాయన పరిశ్రమను వెంటనే రద్దు చేయాలి....**

**- ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామస్థుల ఆవేదన....**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 03:**
సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలం మల్గి గ్రామ శివారులో ప్రతిపాదించిన 'శ్రీ ఆశా ఆల్డిహైడ్స్ అండ్ అడెసివ్స్' రసాయన పరిశ్రమకు వ్యతిరేకంగా గ్రామస్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ వల్ల అభివృద్ధి కంటే కాలుష్యం, అనారోగ్యాలే ఎక్కువగా ఉంటాయని ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో స్పష్టం చేశారు. పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక (ఈఐఏ) మరియు ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు అధికారులు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి జిల్లా






అదనపు కలెక్టర్ మాధురి, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, పర్యావరణ ఇంజనీర్ లక్ష్మి తదితరులు హాజరయ్యారు. మల్గి గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకాగా, పలువురిని పోలీసులు సమావేశంలోకి అనుమతించకుండా బయటే నిలిపివేయడం ఉద్రిక్తతకు దారితీసింది.గ్రామస్థులు మాట్లాడుతూ, కర్ణాటక సరిహద్దుకు కేవలం 400 మీటర్ల దూరంలో ఉన్న ఈ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వ అనుమతులు లేకుండానే రాష్ట్ర స్థాయిలో అనుమతులు కోరడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. కంపెనీ తయారు చేయబోయే ఉత్పత్తులపై స్పష్టత లేకపోవడం అనుమానాలకు దారి తీస్తోందన్నారు.ఈ ప్లాంట్‌లో తయారు చేయబోయే ఫార్మాల్డిహైడ్ వంటి ప్రమాదకర రసాయనాల వల్ల క్యాన్సర్, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయని సైంటిస్ట్ బాబురావు వివరించారు. రసాయనాల నిల్వ, రవాణా, వ్యర్థాల నిర్వహణ అత్యంత ప్రమాదకరమని ఆయన తెలిపారు.రూ.36 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టి కేవలం 25 మందికే ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పడం సమంజసం కాదని గ్రామస్థులు ప్రశ్నించారు. ఈ కొద్దిపాటి ఉద్యోగాల కోసం వేలాది రైతుల జీవనోపాధిని ప్రమాదంలో పడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు కలుషితమైతే వ్యవసాయం పూర్తిగా నాశనం కావడంతో పాటు, పశుసంపద కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో చాటింపు వేసి, అందరి సమక్షంలో పారదర్శకంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. విదేశీ సాంకేతికతతో రసాయన వ్యర్థాలను శుద్ధి చేస్తామని కంపెనీ చెబుతున్న మాటలు ఆచరణలో విఫలమవుతాయని సీపీఎం నాయకుడు ఆనంద్ పేర్కొన్నారు. ప్రాణాలను హరించే కాలుష్య పరిశ్రమను వెంటనే రద్దు చేయాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.

## స్కానింగ్ కేంద్రాలను పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్ తప్పనిసరిగా సందర్శించి తనిఖీ చేయాలి...

**- అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి ...**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:**
జిల్లాలో రిజిస్ట్రేషన్ చేసుకున్న స్కానింగ్ కేంద్రాలను సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్ తప్పనిసరిగా సందర్శించి తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి సూచించారు.శనివారం కలెక్టరేట్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నెల వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెకాయ్ ఆపరేషన్ ఆకస్మికంగా ప్రతినెల చేయాలని అలాగే లింగ నిష్పత్తి నీ పెంచడానికి ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. పిసి అండ్ పిఎన్డిటి చట్టం, ఎంటి పీ ,క్లినికల్ ఎస్టాబ్లిష్ యాక్ట్, సరోగసి యాక్ట్ పైన రేడియోలజిస్టుకు, గైనకాలజిస్టుకు, మెడికల్ డైరెక్టర్స్ కు శిక్షణ కార్యక్రమం వచ్చే ఫిబ్రవరి 15 లోపు నాలుగు ప్రదేశాలలో నిర్వహించి అందరికీ శిక్షణ ఇవ్వాలని అన్నారు . డిస్టిక్ అప్రోపెట్ అథారిటీ పిసి అండ్ పిఎన్డిటి చట్టంపై ( గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ) (లింగ ఎంపిక నిషేధ చట్టం ప్రకారం జిల్లాలో స్కానింగ్ సెంటర్స్ నడపడానికి పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి కమిటీ సభ్యులు అనుమతి ఇవ్వడం జరిగింది. జిల్లాలో చట్టాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, చట్టాన్ని అతిక్రమించిన హాస్పిటల్స్ , స్కానింగ్ కేంద్రాల పైచట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ అయి ఉన్న ప్రతి ఒక్క హాస్పిటల్స్ ను, స్కానింగ్ కేంద్రాలను సీనియర్ పబ్లిక్



హెల్త్ ఆఫీసర్ క్రమం తప్పకుండా తనిఖీ చేసి తనిఖీలో ఏదైనా చట్టానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో స్కానింగ్ మిషను రిజిస్ట్రేషన్ ప్రకారం ఉన్నాయా లేదా అనుమతి లేకుండా నడుస్తున్నాయా అలా ఉంటే చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిగా మ్యాపింగ్ చేసి స్కానింగ్ సెంటర్ నుండి ఫారం( ట) ప్రతినెల వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.అల్ట్రా సౌండ్ స్కానింగ్ కు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టంపై అధ్యనం చేసి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి జిల్లాలో పి సి పి ఎన్ డి టి చట్టం అమలవుతున్న తీరు, జిల్లాలో ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి తీసుకున్న చర్యలను వివరించారు. ప్రవేట్ ఆసుపత్రులకు చట్టంపై అవగాహన కోసం ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మనోహర్ గారు, అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ జయశ్రీ గారు, వందన ఎన్జీవో యాక్షను ఎయిడ్ , జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు తదితరులు పాల్గొన్నారు.

## మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:**
సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని (జనవరి 3వ తేదీ) జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.రవీంద్ర భారతి లో నిర్వహించిన సావిత్రి భాయి పూలే 195వ జయంతి జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ సమాజంలో అణచివేతకు గురవుతున్న మహిళలకు,బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడానికి సావిత్రిబాయి చేసిన త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. ఆ కాలంలో మహిళలు చదువుకోవడమే నేరంగా భావించే పరిస్థితుల్లో,ఎన్నో అవమానాలను భరించి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా రికార్డు సృష్టించారని గుర్తుచేశారు. జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో



నడుస్తూ, బాల్య వివాహాల నిర్మూలనకు, వితంతు పునర్వివాహాలకు ఆమె అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సదానంద, బండిగారి రాజు నరసింహ నాయక్ ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**మునుగోడు వెలుతురు జనవరి 03:**
కిష్టాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలుట్ల కుమార్, ఈరటి చెన్నయ్య, నూతనకంటి లింగస్వామి, మునుకుంట్ల బలరాం తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై నమ్మకంతో ప్రేరేపితులై చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో సాదరంగా చేరారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సురిగి నర్సింహా గౌడ్, పాలకూరి నాగరాజుగౌడ్, వేముల నర్సింహాగౌడ్, మునుకుంట్ల కుమార్ గౌడ్, చేపూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు...

## సావిత్రి భాయి పూలే 195 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం




**మునుగోడు వెలుతురు జనవరి 03:**
మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రి భాయి పూలే 195 వ జయంతి ఉత్సవాన్ని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటశీ జరిగింది.సావిత్రి భాయి పూలే చిత్ర పటనికి బీసీ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బూడిద లింగయ్య యాదవ్ మరియు స్థానిక సర్పంచ్ పాలకూరి నర్సింహ రమాదేవి తో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దక్షిణ తెలంగాణ కన్వీనర్ డాక్టర్ తోట నర్సింహ చారి,బీసీ విద్యార్ధి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి,బిసి సంఘం నాయకులు ఈదులకంటి కైలాష్ గౌడ్,మిరియాల వెంకన్న,ఆవుల శ్రీనివాస్ యాదవ్, పంతంగి అశోక్, గోపాగోని దిలీప్,నరేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకి గ్రామం నుండి గుండ్రంపల్లి రోడ్ల పనులు ప్రారంభం

**- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి**





**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 03:**
మండలం వెల్లంకి గ్రామం ఎమ్మెల్యే వేముల వీరేశం గ్రామంపై ప్రత్యేక దృష్టి ఎమ్మెల్యే వేముల వీరేశం కు కృతజ్ఞతలు తెలిపిన వెల్లంకి మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డివెల్లంకి-గుండ్రంపల్లి బీటీ రోడ్డుకు సుమారు 2 కోట్ల రూపాయలు మంజూరు చేసి టెండర్లు పూర్తి కావడానికి కృషి చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేషానికి వెల్లంకి మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.గుంతలుగా మారి అధ్వానంగా తయారై ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడంతో విషయం ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకెళ్లడంతో ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. ఆ రోడ్డుకు టెండర్లు పూర్తి కావడంలో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేషానికి కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు.

## సావిత్రిబాయి పూలే 194వ జయంతి ని ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:**
శనివారం రోజున సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ లోని జ్యోతిబాపూలే చౌరస్తాలో నిర్వహించబడ్డ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి హనుమంతరావు మరియు హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ సావిత్రిబాయి పూలే ఆశయాలను మరియు వారి యొక్క స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తీసుకొని అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరేందర్ గౌడ్, రామకృష్ణ, రాజేంద్ర ప్రసాద్,పూర్ణచందర్, జోసెఫ్, బాలకిషన్, మహేష్, జెస్వాల్, శ్రీనివాస్ గౌడ్, జై కృష్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా పరిశ్రమలో అగ్నిప్రమాదం

**అనకాపల్లి,జనవరి3( వెలుతురు):**
అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా పరిశ్రమలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఎస్‌వీఎస్ కంపెనీలో ప్రమాదవశాత్తూ మంటలు రేగాయి. ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 14 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. దట్టమైన పొగలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అచ్యుతాపురం సెజ్‌లో ప్రమాదంపై అధికారులతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# 60 మార్కులకే ఇంటర్ మ్యాథ్స్...

**హైదరాబాద్, జనవరి3 ( వెలుతురు):**

మన సమాజంలో చాలా మంది విద్యార్థులుకు లెక్కల సబ్జెక్ట్ అంటేనే భయం. చదవకుండానే... అర్థం చేసుకోకుండానే ఫెయిల్ అవుతామని భయపడతారు. ప్రతి ఏటా పది, ఇంటర్ తరగతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్ అవుతోంది కూడా మ్యాథ్స్ సబ్జెక్ట్‌లోనే. మ్యాథ్స్ పరీక్ష అంటేనే మరీ ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులు భయంతో వణికిపోతుంటారు. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం వచ్చే సంవత్సరం నుంచి ఇంటర్ విద్యార్థులకు కేవలం 60 మార్కులకే మ్యాథ్స్ పరీక్ష నిర్వహించబోతున్నారు. 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ఇది అమలు కాబోతుంది.తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు... విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, భారాన్ని తగ్గించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. మ్యాథమెటిక్స్ పరీక్షా సిలబస్, విధానంలోనూ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకు మ్యాథ్స్ పేపర్ అంటే 75 మార్కులకు రాత పరీక్ష ఉంది. వచ్చే ఏడాది నుంచి ఈ విధానం మారనుంది. మ్యాథ్స్ పరీక్ష కోసం... సీబీఎస్ఈ (అభాఇ) మాదిరి మన దగ్గర కూడా ఇంటర్నల్ మార్కుల విధానాన్ని తీసుకురావాలని బోర్డు నిర్ణయించింది.ప్రస్తుతం ఇంటర్‌లో మ్యాథ్స్?ఏ, మ్యాథ్స్?బీ రెండు పేపర్లకు చెరో 75 మార్కుల చొప్పున మొత్తం 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తున్నారు. అయితే వచ్చే విద్యా సంవత్సరం నుంచి మాత్రం తెలంగాణలో ఇంటర్ మ్యాథ్స్ పరీక్ష కేవలం 60 మార్కులకే జరగనుంది. ఇది కూడా థియరీ పార్ట్. మిగిలిన 15 మార్కులను 'ఇంటర్నల్స్'కు కేటాయించనున్నారు. విద్యార్థి సామర్థ్యం, ప్రాజెక్టులు, అటెండెన్స్ వంటి అంశాల ఆధారంగా ఇంటర్నల్స్‌లో ఈ 15 మార్కులు వేస్తారు.దీంతో విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఎంపీసీ , ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్ ఒకేలా ఉంది. రెండు పేపర్లకు వచ్చే 150 మార్కులను శాతంగా తీసుకొని వంద మార్కులకు కుదించారు. ఇకపై ఈ విధానానికి చెక్ పడనున్నది. ఎంఈసీ విద్యార్థులకు మ్యాథ్స్ పేపర్‌ను వంద మార్కులకు నిర్వహించనున్నారు. ఎంపీసీ, ఎంఈసీ విద్యార్థులకు వేర్వేరుగా ప్రశ్నపత్రాలు రూపొందించనున్నారు.అలానే ఇంటర్ పరీక్షల విధానంతో పాటు సిలబస్‌లో కూడా భారీ మార్పులు చేయబోతున్నారు. ప్రస్తుతం ఎక్కువ మంది విద్యార్థులు... మ్యాథ్స్ బీలోనే ఫెయిల్ అవుతున్నారు. దీన్ని గమనించిన ఇంటర్ బోర్డు... మ్యాథ్స్ బీ పాఠ్య పుస్తకంలోని కొన్ని కఠినమైన చాప్టర్లను మ్యాథ్స్ ఏలోకి మార్చాలని డిసైడ్ అయింది. ఈ మార్పులన్నీ వచ్చే విద్యా సంవత్సరం (2026?27) నుంచే పక్కాగా అమలు కానున్నాయి.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**



**పెద్దపల్లి జనవరి3 ( వెలుతురు):**

మహాత్మాగాంధి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే ప్రధాని నరేంద్ర మోడీ గాంధీ పేరును తొలగించి కొత్త చట్టాన్ని తీసుక వచ్చిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పాత పథకాన్ని యథావిధిగా కొనసాగించేందుకు బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని, కులం, మతం, ప్రాంతీయ తత్వం పాల పొంగులాంటివని, వాటితో ఎప్పటికి అధికారంలోకి రాలేరని, ప్రజల బాగు కోసం పని చేయాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎంజీఎస్ఆర్డీఎస్ పథకానికి సవరణ చేసి కొత్తగా తీసుక వచ్చిన వీబీ-జీ రామ్ పథకం జరిగిన చర్చ సం దర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తుంగలో తొక్కి కొత్త పథకాన్ని తీసుక వచ్చిందని, ఆరు మాసాల్లో దీనిని అమలు చేయాలనే దర్మార్గమైన ఆలోచన చేసిందన్నారు. 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం భరించే విధంగా చట్టం చేశారని, తద్వారా తెలంగాణ రాష్ట్రంపై 1800 కోట్ల రూపాయల భారం పడనున్నదని అన్నారు. 2005 లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం సోనియాగాంధీ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుక వచ్చిందన్నారు. 2009లో ఈ పథకానికి మహాత్మాగాంధి పేరు పెట్టారని అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసలు ఆగాయన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని వ్యవసాయ కూలీల, ఇతర కూలీలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ పథకం పేదలకు వరమన్నారు. భార్య భర్తలిద్దరికి ఒకే జాబ్ కార్డుపై ఒకే చోట పని దొరుక తున్నద న్నారు. అలాంటి పథకాన్ని పూర్తిగా ఎత్తి వేసే కుట్రలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్న దన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుక వచ్చిన మహాత్మాగాంధీ పేరును తీసేయాలనే ఆలోచన చేయడనీ దుర్మార్గ చర్యని దీనిని అసెంబ్లీ సాక్షిగా ఖండిస్తున్నానని అన్నారు. గడిచిన 12 ఏళ్ల మోడీ పాలనలో ఒక్క కొత్త సంక్షేమ పథకాన్ని తీసుక వచ్చిన పాపాన లేదని, ఉన్న పథకాల ను తుంగలో తొక్కుతు న్నారని ఆరోపించా రు. సర్జికల్ స్ట్రయిక్, రామ్ మందిర్ పేరిట రెండుసార్లు అధికారంలోకి వచ్చారని, ఆ విధంగా ఎప్పటి కీ అధికారంలోకి రాలేరని అన్నారు. కులం, మతం, ప్రాంతీయ తత్వం పాల పొంగు లాంటివని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి చర్చించాల్సిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు బీజేపీకి భయపడి పారిపోయా రని విమర్శించారు. ఆ పథకం గురించి తాము మాట్లాడితే, ఏ ప్రమాదం ఉంటుందోనని బయటకు వెళ్లారని ఏద్దేవా చేశారు. అబద్ధాలతో బతికే బీఆర్ఎస్ నాయకులకు అధికారంపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదని విమర్శించారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి ఎంజీఎన్ఆర్జీఎస్ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని ఎమ్మెల్యే విజయరమణారావు డిమాండ్ చేశారు. ఈ విషయమై బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలని సూచించా రు.

# మాజీ మంత్రి జోగు రామన్న అరెస్టు

**అదిలాబాద్ జనవరి3 ( వెలుతురు):**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోయా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి మాజీ మంత్రి జోగు రామన్న ప్రయత్నించారు. పోలీసులు జోగు రామన్నను అడ్డుకొని బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ శ్రేణులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. జోగు రామన్న పోలీస్ స్టేషన్ వద్ద స్పృహ కోల్పోయారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు పోలీస్ స్టేషన్ ఎదుటే నిరసనకు దిగారు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

**- మునుగోడు నియోజకవర్గంలో నిరంతరాయంగా ఉచిత కంటి వైద్యశిబిరాలు**

**- ప్రతి ఒక్కరి కంటిచూపు మెరుగ్గా ఉండాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**- నేడు మునుగోడు లో 11వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరం**



**మునుగోడు వెలుతురు జనవరి 03:**

తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కంటి సమస్యలతో బాధపడొద్దనే ఆలోచనతో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఇప్పటివరకు 10 విడతలుగా నిర్వహించిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలలో 7506 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 1490 మంది కి కంటి ఆపరేషన్లు పూర్తిచేశారు మునుగోడు మండల ప్రజలకు మునుగోడు లో నిర్వహించి న మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, రెండవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడు లో నిర్వహించిన మూడవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నాలుగో విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ఐదవ విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి, చండూరు మండలం బంగారిగడ్డలో నిర్వహించిన ఆరవ విడత కంటి వైద్య శిబిరంలో 198 మందికి, గట్టుప్పల్ మండల కేంద్రం లో ఏడవ విడత కంటి వైద్య శిబిరంలో 65 మందికి, నారాయణపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన 8 వ విడత వైద్య శిబిరంలో 132 మందికి,చౌటుప్పల్ టౌన్ లో నిర్వహించిన 9 వ విడత వైద్య శిబిరంలో 82 మందికి, చౌటుప్పల్ లోని లక్కారం లో నిర్వహించిన 10వ, విడత వైద్యశిబిరంలో 128 మందికి, ఆతరువాత చౌటుప్పల్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన రివ్యూ క్యాంపుల్లో 32 మందికి ఆపరేషన్లు పూర్తి చేశారు మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రి కి పెద్దకొడుకుగా మారి కంటి ఆపరేషన్ లు చేయిస్తున్నారు... రాబోయే మూడున్నర సంవత్సరాలలో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు.. ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు.. జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత వైద్య కంటి శిబిరాల నిర్వహణ నిరంతరాయంగా నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 2 మున్సిపాలిటీలు , 7 మండల కేంద్రాలలో 10 ఉచిత వైద్య కంటి శిబిరాలు నిర్వహణ పూర్తయింది..ఈ 10 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 7506 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 1490 మంది కంటి ఆపరేషన్లు పూర్తిచేసి, 2994 మంది కి కండ్లజోళ్లు(కండ్లద్దాలు) అందించారు.. నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో భాదపడొద్దని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ కొనసాగుతోంది.. దాంట్లో భాగంగానే నేడు ఆదివారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మునుగోడు, ఘట్టుప్పల్ మండలాల గ్రామాల ప్రజలకు 11వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు..తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.. మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి..మునుగోడు, ఘట్టుప్పల్ మండలాలలోని గ్రామాల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఇప్పటికే గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రచారం నిర్వాహిస్తున్నారు స్థానిక నాయకులు..ఈ ఉచిత కంటి వైద్యశిబిరాలలో పరీక్షలు చేయించుకుని ఆపరేషన్లకు ఎంపికైన పేషెంట్లను వెంటవెంటనే బస్సుల్లో హైదరాబాద్ తరలించి అక్కడి శంకరా కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించేలా ఏర్పాట్లు చేశారు..





### త్వరలోనే మునుగోడు కేంద్రంలో కార్పోరేట్ హంగులతో కంటి ఆసుపత్రి నిర్మాణం

ఉచిత కంటి వైద్య శిబిరాలలో పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లకు ఎంపికైన వారిలో కొందరు మాత్రమే హైదరాబాద్ వెళ్లి ఆపరేషన్లు చేయించుకుంటున్నారు.ఆపరేషన్ అవసరం ఉండి కూడా కొంతమంది హైదరాబాద్ వెళ్లలేకపోతున్న పరిస్థితిని గమనించిన గౌరవ ఎమ్మెల్యే గారు మనుగోడు మండల కేంద్రంలో నే కంటి పరీక్షలు నిర్వహించే విదంగా కంటి ఆసుపత్రిని నిర్మించడానికి ప్రణాళికలు వేస్తున్నారు..అన్ని సహకరిస్తే త్వరలోనే మునుగోడులో కార్పోరేట్ కంటి ఆసుపత్రి నిర్మాణం జరగనుంది..మునుగోడు నియోజకవర్గ ప్రజలకే కాకుండా నల్గొండ జిల్లాలోని మారుమూల గ్రామం నుండి కంటి సమస్యతో వచ్చినా చూసి వెంటనే ఉచిత ఆపరేషన్ చేసి పంపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# దుబ్బాక మున్సిపాలిటీపై ఎగిరేది గులాబీ జెండానే

**- పల్లె వంశీ కృష్ణ గౌడ్ అధ్యక్షులు బిఆర్ఎస్ దుబ్బాక మున్సిపాలిటీ**





**దుబ్బాక, వెలుతురు జనవరి 03:**

మున్సిపల్ ఎన్నికల నగారా మోగిన వేళ దుబ్బాక పట్టణంలో బిఆర్ఎస్ నాయకుల ప్రెస్ మీట్ జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడు "పల్లె వంశీకృష్ణ గౌడ్" మాట్లాడుతూ రానున్న దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డుల్లో అత్యధికంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లు గెలవడమే కాకుండా మున్సిపాలిటీ పీఠాన్ని బిఆర్ఎస్ పార్టీ మాత్రమే కైవసం చేసుకుంటుందని అన్నారు, కెసిఆర్ గారి నాయకత్వంలో ఈ ప్రాంత నాయకులు, అప్పటి ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్యే "కొత్త ప్రభాకర్ రెడ్డి" గారి చొరవతో దుబ్బాక మున్సిపాలిటీకి గతంలో 20 కోట్ల నిధులు మంజూరు చేయడమే కాకుండా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు బిఆర్ఎస్ హయంలో మాత్రమే జరిగింది వంద పడకల ఆసుపత్రి , కొత్తగా ఏర్పడిన బస్టాండు, 1000 కి పైగా డబల్ బెడ్రూంలు, ప్రతి వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీలు, కెసిఆర్ స్కూల్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు దుబ్బాక మున్సిపల్ పరిధిలో సజీవ సాక్ష్యంగా బి.ఆర్.ఎస్ అభివృద్ధికి నిదర్శనంగా నేడు మనకు దర్శనమిస్తున్నాయి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ,కేంద్రంలో బిజెపి సర్కార్ ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా దుబ్బాక మున్సిపాలిటీకి రూపాయి నిధులు తీసుకురావడంలో ఆ పార్టీ నాయకులు విఫలమయ్యారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ గారు మంజూరు చేసినటువంటి 10 కోట్ల రూపాయలను వాపస్ పంపి మళ్ళీ ఇప్పుడు కొత్తగా సాంక్షన్ చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్తున్నారు , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము రూపాయి చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని విషయం ప్రజలందరి గమనంలో ఉంది, కేంద్రంలో బిజెపి సర్కార్ కి ప్రతినిధిగా ఉన్నటువంటి దుబ్బాక ప్రాంత నాయకులు ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా, ప్రస్తుత ఎంపీ "మాధనేని రఘునందన్ రావు" గారు ఆయన గెలిచినప్పటి నుంచి కేంద్రం నిధులు తీసుకువచ్చే అవకాశం ఉన్నప్పటికీ దుబ్బాక మున్సిపాలిటీకి ఒక్క రూపాయి నిధులు కూడా తీసుకురాలేదు, అలాంటి పార్టీలకు దుబ్బాక మున్సిపాలిటీలో ఓట్లు అడిగే హక్కు లేదు, ప్రజలందరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల విసుగు చెంది ఉన్నారు, సాక్షాత్తు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి దుబ్బాక ఎన్నికల ప్రచారంలో స్వయంగా ఇక్కడ హామీ ఇవ్వడం జరిగింది, దుబ్బాకను రెవిన్యూ డివిజన్ చేస్తాము అని చెప్పి కానీ ఇప్పటివరకు ఆ ఊసే లేదు, రైతులకు యూరియా అందించడం మొదలు రైతుబంధు ఎగబెట్టడం, మహిళలందరికీ 2500 పింఛన్ ఇస్తామని చెప్పడమే కాకుండా వందల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వము మరిచిపోయింది అన్ని రంగాల్లో విఫలమైన రేవంత్ సర్కార్ పట్ల ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు, మళ్లీ కెసిఆర్ గారు ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతారు, బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు ఏర్పాటు చేస్తుంది అని ప్రజలందరూ ఎదురుచూస్తున్న సందర్భంగా రాబోయే రెండున్నర సంవత్సరాల తర్వాత ఏర్పడబోయేది బిఆర్ఎస్ సర్కారే కాబట్టి, మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం కాబట్టి దుబ్బాక మున్సిపల్ ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఓటు వేయాలని ఆలోచిస్తున్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండవెల్లి ఎల్లారెడ్డి గారు, సీనియర్ నాయకులు గన్నెబూమిరెడ్డి, పల్లె రామస్వామి గౌడ్, ఆస స్వామి , ఇల్లెందుల శ్రీనివాస్, సంజీవరెడ్డి,బట్టు ఎల్లం, ఎంగారి,రాజిరెడ్డి,బండి రాజు, దివిటి కనకయ్య, దేవుని రాజు, పర్స కృష్ణ,అంబటి యాదగిరి గౌడ్, తుమ్మ భాను, చెక్కపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమం, అభివృద్ధిలో సమతుల్యత అవసరం

**ఐఐజీహెచ్ రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావులు, సామాజిక వేత్తల అభిప్రాయం**

హైదరాబాద్ వెలుతురు జనవరి 03: ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమానికి పథకాలు అమలు చేస్తూనే అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాలని సామాజిక వేత్తలు, మేధావులు అభిప్రాయపడ్డారు. సంక్షేమం, అభివృద్ధి విషయంలో సమతుల్యత అవసరమని వారు పేర్కొన్నారు . శనివారం ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంక్లూజివ్ గవర్నమెంట్ హైదరాబాద్ (ఐ ఐ జి హెచ్) ఆధ్వర్యంలో బేగంపేట సెస్ భవనంలో తెలంగాణ లో పరిపాలన మెరుగుపర్చడం-ఆర్థిక నిర్వహణ - సంక్షేమ పాలన అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తొలి సెషన్ లో లోక్ సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ, ప్రొఫెసర్ కృష్ణారెడ్డి చిట్టెడి కీలక ఉపన్యాసం చేశారు. ఐఐజీహెచ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ మురలీ మనోహర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఐఐజీహెచ్ చేపడుతున్న కార్యక్రమాలను, సదస్సు ఉద్దేశాలను వివరించారు. రెండో సెషన్ లో ప్రొఫెసర్ దొంతి నరసింహారెడ్డి, విశ్లేషకుడుసురేష్ కొల్చాటి, న్యాయవాది బండారు రామ్మోహన్ రావు, ఫణిధర్ రావు, బిజెపి నాయకుడు పేరాల శేఖర్ జి తదితరులు మాట్లాడారు. , స్త్రీ శక్తి ప్రతినిధి అజులి తమ అభిప్రాయాలను వెల్లడించారు. సీనియర్ జర్నలిస్టులు కప్పర ప్రసాద్, రావికంటి శ్రీనివాస్, వివిధ రంగాల ప్రతినిధులు, విద్యావేత్తలు,పలు యూనివర్సిటీల విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల తీరుతెన్నులపై ఈ సమావేశంలో లోతైన చర్చ జరిగింది.







సంక్షేమ పథకాల ఫలాలు పేదలకే చేరాల్సి ఉండగా అనర్హుల పాలు కావడం పట్ల సదస్సు ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న కోట్లాది రూపాయలు వృథా అవుతున్నాయని పేర్కొంది. అలాగే అంత లాభదాయకం కాని భారీ ప్రాజెక్టుల నిర్మాణం సరికాదని అభిప్రాయపడింది. అభివృద్ధి పనుల కోసం అప్పులు చేయడం తప్పు కాదని , అయితే రోజు వారీ ఖర్చుల కోసం కూడా అప్పులు చేయడం తగదంది. ఈ సమావేశంలో చర్చించిన అన్ని అంశాలపై ప్రభుత్వానికి సవివర నివేదిక సమర్పిస్తామని ఐఐజీహెచ్ ప్రతినిధులు తెలిపారు.

# అనంతలో ఘోర రోడ్డు ప్రమాదం

**- రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి**

**అనంతపురం, జనవరి3 ( వెలుతురు):**
అతివేగం ఇద్దరిని బలిగొంది. మడకశిర మండలంలోని అగ్రంపల్లి సమీపాన గురువారం అర్ధరాత్రి ఎన్‌హెచ్ 544 ఈ జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో అతివేగంతో ఢీకొట్టడంతో డ్రైవర్లు మహమ్మద్ రఫిక్ (32), రఘురామ్(19) దుర్మరణం చెందారు. రెండువాహనాలు నుజ్జయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మడకశిర పట్టణంలోని వడ్రపాళ్యం ప్రాంతానికి చెందిన రఘురామ్ బొలెరో వాహనంలో గుడిబండ సంత నుంచి హిందూపురానికి పశువులను తీసుకెళ్లాడు. అక్కడ దించేసి తిరుగు ప్రయాణమయ్యాడు. కర్ణాటకలోని శివమొగ్గకు చెందిన మహమ్మద్ రఫిక్ వ్యాన్‌లో పెనుకొండ సమీపంలోని కియ పరిశ్రమకు సంబంధించిన సామగ్రిని పుణెకి తీసుకెళ్లాడు. అక్కడ దించేసి కియకి తిరుగి వస్తున్నాడు. అగ్రంపల్లి వద్ద జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో వాహనం అతివేగంతో ఎదురుగా వెళ్లి ఢీకొంది. ఇరు వాహనాల డ్రైవర్లు అక్కడికక్కడే మృతిచెందారు. బొలెరో వాహనంలోని భువనేశ్వర్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. రఘురామ్ తండ్రి శివానంద్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రఘురామ్‌కు వివాహం కాలేదు. మహమ్మద్ రఫిక్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.

# బెజవాడ కోకాపేటగా కానూరు



**విజయవాడ, జనవరి3 ( వెలుతురు):**
విజయవాడ శివారు ప్రాంతాలైన కానూరు, పోరంకి ప్రాంతాలు భవిష్యత్తులో కోకాపేట స్థాయికి ఎదుగుతాయన్న అంచనాలు రియల్ ఎస్టేట్ వర్గాలు వేస్తున్నాయి. కానూరు, పోరంకి, తాడిగడప వంటి ప్రాంతాలు ఇప్పుడు ఇన్వెస్టర్ల హాట్ ఫేవరెట్‌గా మారాయి. రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెరగడం, ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టడంతో ఈ ప్రాంతాల్లో భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.త్వరలోనే ఇక్కడ భారీ ఆకాశహర్మ్యాలు, వాణిజ్య సముదాయాలు వెలుస్తాయన్న అంచనాలతో రియల్ ఎస్టేట్ రంగం కొత్త ఉత్సాహంతో కనిపిస్తోంది. ఇలాంటి అంచనాలు రావడానికి ప్రధాన కారణం ఇక్కడి అద్భుతమైన కనెక్టివిటీ. అమరావతి రాజధాని నగరానికి నేరుగా అనుసంధానించేలా నిర్మిస్తున్న వెస్ట్ బైపాస్ రోడ్డు కీలకంగా మారింది. దీనివల్ల విజయవాడ నగరంతో సంబంధం లేకుండా నేరుగా రాజధాని ప్రాంతానికి, అటు గుంటూరుకు చేరుకునే సౌలభ్యం కలగనుంది.కాస్త ఆలస్యం అయినా మరో రెండేళ్లలో గ్రేటర్ విజయవాడ ప్రతిపాదన కూడా కార్యరూపం దాలుస్తుండటంతో, భవిష్యత్తులో ఇక్కడ అత్యున్నత స్థాయి మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని భా?స్తున్నారు. ఈ అంచనాల ఫలితంగానే గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ప్రాంతాల్లో ల్యాండ్ డీల్స్ సంఖ్య పెరిగింది. ప్రధాన రోడ్లకు సమీపంలో ఉన్న స్థలాల ధరలు కోట్లలో పలుకుతున్నాయి. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, లగ్జరీ అపార్ట్‌మెంట్‌ల నిర్మాణం ఊపందుకుంది. బహుళ జాతీయ సంస్థలు తమ కార్యాలయాల కోసం ఇక్కడ స్థలాలను అన్వేషిస్తుండటంతో, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా పెద్ద ఎత్తున భూములను సమీకరిస్తున్నారు.

# ఏపీకి ఆర్థిక కష్టాలు

**విజయవాడ,జనవరి3 ( వెలుతురు):**



ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకీ కఠినంగా మారుతోందన్న అభిప్రాయం బలపడుతోంది. 2014 జూన్ 2 న రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి ఇప్పటివరకు పూర్తిస్థాయి లో ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడలే కపోయిందన్నది వాస్తవం. రాజకీయంగా తీవ్రమైన పోటీ ఉండటంతో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీలు అనేక ఉచిత హామీలు ఇస్తూ వచ్చాయి. అదే సమయంలో ఆదాయ వనరులు బలపడకపోవడం రాష్ట్ర ఖజానాపై తీవ్ర ఒత్తిడిని తీసుకొచ్చింది.విభజన సమయంలోనే ఏపీ భారీ రెవెన్యూ లోటుతో ప్రారంభమైంది. కాగ్ నివేదిక ప్రకారం 2014?15 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 24,194 కోట్ల రూపాయల లోటు నమోదైంది. ఆ తర్వాత ఆదాయాన్ని తెచ్చే హైదరాబాద్ వంటి మహానగరం లేకపోవడంతో లోటు క్రమంగా పెరుగుతూ వచ్చింది. సంవత్సరానికోసారి ఆదాయానికి, ఖర్చులకు మధ్య అంతరం పెరిగి చివరకు సాధారణ పరిపాలనా అవసరాలకే రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రెండో దశ జీఎస్టీ సంస్కరణల పేరుతో ఈ ఏడాది అక్టోబర్ నుంచి కొత్త స్లాబులు అమల్లోకి తీసుకొచ్చింది. మధ్యతరగతి, దిగువ తరగతికి ఊరట కలిగించాలన్న ఉద్దేశంతో అనేక వస్తువులను జీఎస్టీ పరిధి నుంచి మినహాయించారు. దీని వల్ల రాష్ట్రాలకు వచ్చే ఆదాయం తగ్గిపోయింది. ఏపీకి సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లుతుందన్న అంచనాలు అప్పుడే వినిపించాయి. కానీ వాస్తవంగా చూస్తే ఈ ప్రభావం మరింత తీవ్రంగా కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు.గణాంకాలు పరిశీలిస్తే గత ఏడాది అక్టోబర్‌లో జీఎస్టీ ద్వారా రాష్ట్రానికి 2,777 కోట్ల రూపాయలు ఆదాయం రాగా, ఈ ఏడాది అదే నెలలో అది స్పష్టంగా తగ్గింది. అలాగే గత ఏడాది నవంబర్ లో 2,827 కోట్ల రూపాయలు వచ్చిన చోట ఈ ఏడాది నవంబర్‌లో కేవలం 2,697 కోట్ల రూపాయలకే పరిమితమైంది. అంటే సుమారు నాలుగు శాతం కంటే ఎక్కువగా ఆదాయం తగ్గినట్టు లెక్కలు చెబుతున్నాయి.జీఎస్టీ వల్ల రాష్ట్రాలకు వచ్చిన నష్టాన్ని కేంద్రం ఏదో రూపంలో భర్తీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీకి ఈ దెబ్బ ఎక్కువగా తగిలిందని విశ్లేషకులు అంటున్నారు. గత పదకొండేళ్లలో పరిశ్రమలు, సేవారంగం పెద్దగా ఆదాయాన్ని తీసుకురాలేకపోయాయి. ఇప్పటికీ వ్యవసాయ రంగంపైనే ఎక్కువగా ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది.ఇదే సమయంలో ప్రభుత్వంపై ఖర్చుల భారం భారీగా పెరిగింది. సామాజిక పెన్షన్లను నాలుగు వేల రూపాయలకు పెంచి సుమారు 65 లక్షల మందికి చెల్లిస్తున్నారు. ఉచిత బస్సు సౌకర్యం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రైతులకు అన్నదాతా సుఖీభవ వంటి పథకాలు అమల్లో ఉన్నాయి. వీటితో పాటు ఇతర హామీలు కూడా ఉన్నాయి. ఆదాయం తగ్గి, ఖర్చులు పెరగడంతో అప్పులపై ఆధారపడక తప్పడం లేదు. అమరావతి రాజధాని అభివృద్ధి కోసం కూడా రుణాలు తీసుకోవాల్సి వస్తోంది. మొత్తం మీద రాష్ట్ర ఆర్థిక స్థితి ఆందోళనకరంగా ఉందన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏపీ ఆర్థిక పరిస్థితిని క్రమబద్ధీకరించడానికి ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి..

# 33 జిల్లాలకు పూర్తిస్థాయి డీఈఓలను నియమించాలి

**- ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**
**- వేసవికాలంలోనే ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు,**
**- బదిలీలు, పదోన్నతులపై ప్రభుత్వం దృష్టి సారించాలి**
**- మోడల్, గురుకుల పాఠశాలల్లో ఆడ్మిషన్లు పెంచాలి**
**- విద్యారంగానికి బడ్జెట్ లో నిధులు ఎక్కువ కేటాయించాలి**

**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:**
తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను కేవలం రెండు జిల్లాల్లో మాత్రమే పూర్తిస్థాయి జిల్లా విద్యాధికారులు (డీఈఓలు) విధులు నిర్వహిస్తున్నారని, మిగతా జిల్లాల్లో ఇంచార్జులే కొనసాగుతున్నారని బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మూడో రోజు ప్రారంభమైన శాసనమండలిలో ఈ అంశాన్ని ప్రస్తావించిన ఆయన, తక్షణమే రాష్ట్రంలోని అన్ని 33 జిల్లాలకు పూర్తిస్థాయి డీఈఓలను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మాట్లాడుతూ, గత 30 ఏళ్లలో విద్యాశాఖలో అనేక మార్పులు చోటు చేసుకున్నప్పటికీ, తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని పేర్కొన్నారు. ఒకప్పుడు బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించగా, ప్రస్తుతం అవి 6 శాతానికి పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం 86 టీచర్ యూనియన్లు ఉండగా, ఉపాధ్యాయుల



బదిలీలు, పదోన్నతుల కోసం హైదరాబాద్ కార్యాలయాలు, డీఈఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతుండటంతో విద్యార్థులకు సమయాన్ని కేటాయించలేకపోతున్నారని అన్నారు. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. 33 జిల్లాలకు 33 మంది డీఈఓలు ఉండాల్సి ఉండగా, కేవలం రెండు జిల్లాల్లో మాత్రమే పూర్తిస్థాయి డీఈఓలు పనిచేస్తున్నారని, మిగతా చోట్ల ఇంచార్జులే కొనసాగుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేశామని తెలిపారు.పక్కా ప్రణాళికలు, అకాడమిక్ క్యాలెండర్ లేకపోవడం వల్ల ట్రైనింగ్, ట్రాన్స్‌ఫర్స్, ప్రమోషన్లు సమయానికి పూర్తికావడం లేదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, శిక్షణ తరగతులపై స్పష్టమైన అకాడమిక్ క్యాలెండర్ ప్రకటించి, వేసవికాలంలోనే ఈ ప్రక్రియలు పూర్తిచేస్తే అకాడమిక్ ఇయర్ ప్రారంభమైన తర్వాత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించవచ్చని సూచించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లక్ష్యపేటలో ఒక కిలోమీటర్ పరిధిలోనే మోడల్ స్కూల్, ఎస్సీ, ఎస్టీ స్కూల్స్, గురుకులాలు ఉండటంతో సమన్వయ లోపం ఏర్పడి ఆడ్మిషన్లు తగ్గుతున్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యారంగం బలోపేతమే లక్ష్యంగా మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ త్వరగా నివేదిక సమర్పించేలా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాల అభివృద్ధి ద్వారా బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించవచ్చని పేర్కొన్నారు.రాజధాని హైదరాబాద్‌ను దేశంలో నంబర్ వన్ నగరంగా అభివృద్ధి చేయాలని, తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యానికి తీసుకెళ్లాలంటే మంచి ఉపాధ్యాయులు, మౌలిక వసతులు కల్పించి యువతకు నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందిస్తే చాలు అని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## 2025లో సంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో

# బాలల రక్షణలో గణనీయమైన పురోగతి





**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:**
1,894 బాల్య వివాహాలు నిలిపివేత; 497 మంది పిల్లలు అక్రమ రవాణా నుంచి రక్షణసంగారెడ్డి, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో 2025 సంవత్సరం బాలల రక్షణ రంగంలో కీలక మైలురాయిగా నిలిచింది. స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ మూడు జిల్లాల్లో 1,894 బాల్య వివాహాలను నిలిపివేయడంతో పాటు 497 మంది పిల్లలను అక్రమ రవాణా నుంచి రక్షించారు.జిల్లా పరిపాలన, పోలీస్ శాఖ, గ్రామ పంచాయతీలు, ఉపాధ్యాయులు మరియు సమాజ నాయకులతో సమన్వయంగా పనిచేసిన స్కోప్, ప్రమాదంలో ఉన్న వందలాది పిల్లల కేసుల్లో సమర్థవంతంగా జోక్యం చేసుకుంది. అక్రమ రవాణా నుంచి రక్షించబడిన 497 మంది పిల్లల్లో 46 మంది బాలికలు, 451 మంది బాలురు ఉన్నారు.స్కోప్, దేశవ్యాప్తంగా 451 జిల్లాల్లో పనిచేస్తున్న 250కి పైగా స్వచ్ఛంద సంస్థలతో కూడిన భారతదేశంలోని అతిపెద్ద బాలల హక్కుల పరిరక్షణ నెట్వర్క్ 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె. ఆర్. సి)' కు కీలక భాగస్వామి. 2025 జనవరి నుంచి, జె ఆర్ సి, దాని భాగస్వాములు నివారణ, రక్షణ, అభియోగం (3 పి మోడల్) ద్వారా దేశవ్యాప్తంగా 1,98,628 బాల్య వివాహాలను నిలిపివేసి, 55,146 మంది పిల్లలను అక్రమ రవాణా నుంచి రక్షించారు. దేశవ్యాప్తంగా రక్షించబడిన అక్రమ రవాణా బాధితుల్లో 40,830 మంది బాలురు, 14,316 మంది బాలికలు కాగా, మొత్తం 42,217 బాలల అక్రమ రవాణా కేసులు నమోదు చేయబడ్డాయి.ఈ సందర్భంగా స్కోప్ అధ్యక్షుడు డా. బండి సాయన్న మాట్లాడుతూ:"2025 సంవత్సరం మా జిల్లాల్లో బాలల రక్షణకు మైలురాయిగా నిలిచింది. జిల్లా అధికారులు, పోలీసులు, ఉపాధ్యాయులు, సమాజ నాయకులతో సమన్వయంగా చేసిన కృషి స్పష్టమైన మార్పును తీసుకొచ్చింది. అయితే పిల్లలను రక్షించడం మొదటి అడుగు మాత్రమే. వారి పునరావాసం, తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, కుటుంబాలను సంక్షేమ పథకాలతో అనుసంధానించడం ద్వారానే పేదరికం, బాల కార్మికత్వం, బాల్య వివాహాల దుష్చక్రాన్ని చెదరగొట్టగలం" అన్నారు.ఇతర జె ఆర్ సి భాగస్వాములతో కలిసి, స్కోప్ 2030 నాటికి బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మికత్వం నుంచి పిల్లల రక్షణ, అలాగే ఉపాధి, వివాహం , లైంగిక దోపిడీ కోసం జరిగే అంతర్-జిల్లా, అంతర్-రాష్ట్ర అక్రమ రవాణా కేసుల గుర్తింపుపై తీవ్రంగా పనిచేస్తోంది. ఈ కార్యక్రమాల్లో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహా వివిధ చట్ట అమలు సంస్థలతో సన్నిహితంగా కలిసి పనిచేస్తోంది.వివాహాలను నిర్వహించే ప్రధాన పాత్రలో ఉన్న మత నాయకుల ప్రాముఖ్యతను గుర్తించిన జె ఆర్ సి, దేశవ్యాప్తంగా మూడు లక్షలకుపైగా వివిధ మతాలకు చెందిన మత నాయకులను భాగస్వాములుగా చేసుకుని, బాల్య వివాహం శిక్షార్హమైన నేరమని, ఏ మతం కూడా దీనిని సమర్థించదని విస్తృతంగా ప్రచారం చేస్తోంది. దీని ఫలితంగా, జిల్లాల్లోని అనేక మతపరమైన ప్రదేశాల్లో బాల్య వివాహాలు నిషేధించబడ్డాయని సూచించే పోస్టర్లు ఏర్పాటు చేయబడ్డాయి.ప్రభుత్వం చేపట్టిన 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా, స్కోప్ క్యాటరర్లు, టెంట్ సరఫరాదారులు, టైలర్లు తదితర వివాహ సేవలందించే వారితో కూడా సంప్రదింపులు జరుపుతూ, బాల్య వివాహాలను ముందే అడ్డుకునే కీలక పాత్ర పోషిస్తోంది.





# పత్తి రైతులకు షాక్

**అదిలాబాద్, జనవరి3 ( వెలుతురు):**
తెలంగాణలో పత్తి సాగుకు పురిటిగడ్డగా పేరొందిన ఆదిలాబాద్ జిల్లాలో పత్తి రైతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో మునిగిపోయారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా పత్తి కొనుగోలు ధరలను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం అన్నదాతల పాలిట పిడుగులా మారింది. నాణ్యత సాకుతో ఇప్పటికే ఇబ్బందులు పెడుతున్న అధికారులు.. ఇప్పుడు క్వింటాల్ పత్తి ధరపై ఏకంగా యాభై రూపాయలు కోత విధించారు. దీంతో కొత్త ధర 8 వేల 50 రూపాయలుగా నిర్ణయించారు.సిసిఐ అధికారులు ఈ ధర తగ్గింపుకు విచిత్రమైన కారణాలను చూపుతున్నారు. పత్తిలో ఉండే పింజా పొడవు తక్కువగా ఉందని.. అందుకే నాణ్యత లేని పత్తిగా పరిగణించి ధర తగ్గించామని చెబుతున్నారు. ఈ కొత్త ధరలు అమలులోకి రానున్నాయి. అయితే.. పంట సాగు సమయంలో వాతావరణ మార్పులు, అకాల వర్షాల వల్ల పింజా పొడవులో స్వల్ప మార్పులు రావడం సహజమని.. దీనిని సాకుగా చూపి ధర తగ్గించడం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేవలం ధర తగ్గింపు మాత్రమే కాకుండా.. కొనుగోలు పరిమితుల్లో కూడా సిసిఐ భారీగా కోత విధించింది. గత ఏడాది ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని సేకరించిన సిసిఐ.. ఈసారి ఆ పరిమితిని కేవలం 7 క్వింటాళ్లకు కుదించింది. అంటే ఎకరాకు 5 క్వింటాళ్ల దిగుబడిని రైతులు బహిరంగ మార్కెట్లో దళారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పత్తిలో తేమ 8 నుండి 12 శాతం మించకూడదనే నిబంధన రైతులను వేధిస్తోంది. చలికాలం ప్రభావంతో తేమ సహజంగానే ఎక్కువగా ఉంటుందని.. ఈ నిబంధన వల్ల పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.ప్రభుత్వం పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ గ్రామీణ ప్రాంత రైతులకు శాపంగా మారింది. స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయడంతో



స్మార్ట్ ఫోన్లు లేని నిరక్షరాస్య రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నమోదు ప్రక్రియ తెలియక.. సర్వర్ సమస్యల వల్ల స్లాట్లు దొరక్క రైతులు తమ పంటను మార్కెట్లకు తీసుకురాలేకపోతున్నారు.ఒక ఎకరం పత్తి సాగు చేయడానికి విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చు కలిపి దాదాపు 30 వేల నుండి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతులపై సుంకాలను సడలించడంతో అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గి, దాని ప్రభావం స్థానిక రైతులపై పడింది. అటు బహిరంగ మార్కెట్లో ధర లేక, ఇటు సిసిఐ నిబంధనల వల్ల గిట్టుబాటు ధర దక్కక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకుని పాత కొనుగోలు పరిమితిని పునరుద్ధరించాలని.. ధర తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రైతు సంఘాలు ఐక్యంగా డిమాండ్ చేస్తున్నాయి.

https://epaper.velthuru.com

వెలుతురు

cinema

# మన శంకరవరప్రసాద్ గారు పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నచిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో వరుసగా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. ఇప్పటికే పాటలను విడుదల చేసిన చిత్రయూనిట్.. జనవరి 4న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. అయితే తాజాగా ఈ సినిమా విడుదలకు ఇంకా 9 రోజులు ఉందని తెలుపుతూ కౌంట్‌డౌన్ పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో చిరంజీవితో పాటు అమృతం ఫేమ్ హర్షవర్ధన్, హీరోయిన్ కేథరిన్, అభినవ్ గోమఠం ఉన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, ఇప్పటికే కొత్త సినిమాలకు సంబంధించి పోస్టర్లు విడుదలయ్యాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతోంది. తాజాగా వివిధ సినిమాలకు సంబంధించి పోస్టర్లను ఆయా చిత్ర బృందాలు పంచుకున్నాయి. ఇందులో హర్షవర్ధన్, కేథరిన్, అభినవ గోమఠం తదితరులు చిరంజీవి వెనక నిలబడి ఉన్నారు. మరోవైపు ఓవర్సీస్‌లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. యూఎస్‌లో ఇప్పటికే 5వేలకు పైగా టికెట్లు విక్రయమయ్యాయి. సినిమా విడుదలకు 9 రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు చేయనున్నారు. జనవరి 3న రాజమహేంద్రవరంలో మొదలయ్యే ప్రచారం తిరుపతి, నెల్లూరు, విశాఖ, హైదరాబాద్, తాడేపల్లిగూడెం, అనంతపురం, వరంగల్, బెంగళూరుల్లో జరగనుంది. వీటిలోని కొన్ని వేదికల్లో చిరంజీవి పాల్గొంటారని సమాచారం. తిరుపతిలో ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దీని రన్‌టైమ్ 2 నిమిషాల 30 సెకన్లుగా అనిల్ రావిపూడి తెలిపారు.




# రజనీతో కమల్ మూవీ.. డైరెక్టర్‌గా శిబి చక్రవర్తి..

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ 173వ చిత్రానికి సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్ నిర్మాణ సారథ్యంలో రానున్న ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం యువ డైరెక్టర్ శిబి చక్రవర్తికి లభించింది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ శనివారం ఓ ఫొటోను షేర్ చేసింది. 'ప్రతి హీరోకు ఓ ఫ్యామిలీ ఉంటుంది' అని రాసుకొచ్చింది. కమల్ సొంత నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. 2027 సంక్రాంతికి ఈ మూవీని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.అంతకుముందు ఈ సినిమాకు సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటన వెలువడింది. అయితే, అనుకోని కారణాల వల్ల దర్శకత్వ బాధ్యతల నుంచి సుందర్ వైదొలిగారు. దీంతో కొత్త డైరెక్టర్ ఎవరై ఉంటారా? అని ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే రజనీని డైరెక్ట్ చేసే అవకాశం శిబి చక్రవర్తికి లభించింది. ఈ యువ దర్శకుడు 2022లో తీసిన డాన్ తమిళ మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయాన్ని అందుకుంది.



# నటనపై ఆసక్తి లేదన్న దర్శకుడు


## అలాంటి గ్రాప్‌లో పడనన్న అనిల్ రావిపూడి





ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోలు కావాలనుకుని ఇండస్ట్రీకి వచ్చి దర్శకులుగా స్థిరపడినవారు ఉన్నట్లే, దర్శకత్వ రంగంలోకి వచ్చి హీరోలుగా మారిన ఉదాహరణలూ ఉన్నాయి. నాని, రాజ్ తరుణ్ లాంటి వారు అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేసి తర్వాత హీరోలుగా సక్సెస్ సాధించారు. మరోవైపు కొందరు సక్సెస్‌ఫుల్ దర్శకులు కూడా హీరోగా మారాలని ప్రయత్నించి ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి హీరోగా మారతారా? అన్న ప్రశ్న తరచూ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. ఆయన స్టేజ్‌పై మాట్లాడే తీరు, కామెడీ టైమింగ్, మాస్ పల్స్ చూసి 'హీరో మెటీరియల్' అంటూ అభిమానులు కామెంట్స్ చేయడం కొత్త కాదు. అయితే ఈ విషయంపై అనిల్ రావిపూడి ఇచ్చిన సమాధానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హీరోగా సినిమా చేయొచ్చుకదా అని అడిగినప్పుడు అనిల్ రావిపూడి చాలా మెచ్యూర్డ్‌గా స్పందించారు. మనమొక క్రాఫ్ట్‌లో టాప్‌లో ఉన్నప్పుడు పక్కదారి పట్టించడానికి ఇలాంటి ప్రలోభాలు వస్తాయి. వాటికి లొంగితే ఇప్పటికే ఉన్న కెరీర్‌కే ప్రమాదం. అందుకే ఆ ట్రాప్‌లో నేను పడను. నాకు హీరోగా మారాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. డైరెక్షన్‌పైనే పూర్తి దృష్టి పెడతాను అని ఆయన స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తుంది. టాలీవుడ్‌లో దర్శకుడు రాజమౌళి తర్వాత ఫెయిల్యూర్ లేని ట్రాక్ రికార్డ్ ఉన్న డైరెక్టర్‌గా అనిల్ రావిపూడికి మంచి పేరు ఉంది. ఆ రికార్డును కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, నటన వైపు వెళ్లి ఫోకస్ డైవర్ట్ చేయాలనే ఆలోచన తనకు లేదని ఆయన మరోసారి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం అనిల్ రావిపూడి పూర్తిగా మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాపైనే దృష్టి పెట్టారు.

# చైతన్యరావు దిల్ దియా మూవీ పోస్టర్ విడుదల

కీడా కోలా, ఘాటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో చైతన్య రావు ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఆయన కథానాయకుడిగా దర్శకుడు కె. క్రాంతి మాధవ్ కాంబినేషన్‌లో ఒక నూతన చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు 'దిల్ దియా' అనే టైటిల్‌ను ఖరారు చేయగా, 'ఏ నేక్డ్ ట్రూత్' అనేది ట్యాగ్ లైన్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చైతన్య సోఫాలో నగ్నంగా కూర్చోవడం చాలా విభిన్నంగా అనిపిస్తుంది. ఈ సినిమా థీమ్‌ను ప్రతిబింబించేలా ఫస్ట్ లుక్ ఉండటంతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. చైతన్య రావు ఈ సినిమాలో గత చిత్రాల కంటే భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటం విశేషం. శ్రియాస్ చిత్రాస్, ఎ.పూర్ణ నాయుడు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై పూర్ణ నాయుడు ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. క్రాంతి మాధవ్ మార్క్ ఎమోషన్స్, చైతన్య రావు నటన ఈ సినిమాకు ప్రధాన బలం కానున్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ మరియు విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.




# విజచ్ సేతుపతి, అరవింద్ స్వామిల కాంబో గాంధీ టాక్స్ ..మూకీ డ్రామా

భారతీయ చలనచిత్ర తెరపై దశాబ్దాల తర్వాత మళ్ళీ ఒక అద్భుత ప్రయోగం ఆవిష్కృతం కాబోతోంది. అప్పట్లో కమల్ హాసన్ నటించిన 'పుష్పక విమానం' వంటి మూకీ సినిమా ప్రేక్షకులను ఏ విధంగా మంత్రముగ్ధులను చేసిందో మనందరికీ తెలిసిందే. మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత, అదే స్థాయిలో భావోద్వేగాలను పండించడానికి 'గాంధీ టాక్స్' అనే మూకీ డ్రామా సిద్ధమైంది. విలక్షణ నటుడు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించబోతున్నారు. ఈ సినిమాలో మాటలు లేకపోయినా, కేవలం నటీనటుల హావభావాలు మరియు సంగీతంతోనే కథను ప్రేక్షకుల హృదయాలకు చేరువ చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించబో తున్నారు.ప్రముఖ నిర్మాణ సంస్థ 'జీ స్టూడియోస్' ఈ చిత్రాన్ని గాంధీజీ వర్ధంతి సందర్భంగా జనవరి 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఇది మూకీ సినిమా అయినప్పటికీ.. తెలుగు, తమిళం, హిందీ, మరాఠీ మరియు మలయాళ భాషల్లో టైటిల్ కార్డులు, ప్రమోషన్లతో గ్రాండ్‌గా విడుదల కానుంది. విజయ్ సేతుపతి, అరవింద్ స్వామిలతో పాటు అందాల నటి అదితి రావు హైదరి, మరాఠీ నటుడు సిద్ధార్థ్ జాదవ్ కీలక పాత్రల్లో నటించారు. మాటలు లేని ఈ సినిమాలో సంగీతమే ప్రాణం. అందుకే ఈ చిత్రానికి ఆస్కార్ విజేత, మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ అద్భుతమైన స్వరాలను అందిస్తున్నాడు. కిషోర్ పి. బేలేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఉమేష్ కుమార్ బన్సల్, రాజేష్ కేజ్రీవాల్, మీరా చోప్రా, కిషోర్ పాండురంగ్ బేలేకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.


# పవర్‌ఫుల్ విలనిజంతో మెప్పించున్న చిరాగ్ జానీ

మోహన్.జి దర్శకత్వంలో రూపొందుతోన్న హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'ద్రౌపది 2' పై అంచనాలు పెరుగుతున్నాయి. 14వ శతాబ్దంలో దక్షిణ భారతదేశపు నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో బహుభాషా చిత్రంగా రూపొందించారు. సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. రిచర్డ్ రిషి లుక్, చక్కటి పాటలు, విజువల్స్ సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను మరింతగా పెంచాయి. ఇందులో చిరాగ్ జానీ విలన్‌గా నటిస్తుండటం అంచనాలను మరింత పెంచింది. దర్శకుడు మోహన్.జి మాట్లాడుతూ 'మహమ్మద్‌బీన్ తుగ్లక్ పాత్రలో చిరాగ్ నటించారు. ఈ పాత్రను విలన్‌గానే కాకుండా.. తను తీసుకునే నిర?యాల వల్ల సమస్యల్లో పడే పాలకుడిగా చూపించే క్రమంలో దాన్ని చిరాగ్ అదుతేంగా పోషించారు. చరిత్రలో తుగ్లక్‌ను తెలివైన మూరు?డు అని అంటుంటారు. ఇలాంటి పాత్రను చేయాలంటే లుక్ పరంగా గంభీరంగా కనిపిస్తూనే మేథస్సు, తెలివిని బ్యాలెన్స్ చేస్తూ నటించే యాక్టర్ కావాలి. ఇలాంటి వేరియేషన్‌ను చూపించటం చాలా కష్టంతో కూడుకున్నది. చిరాగ్ ఆ పాత్రలో పూర్తిగా లీనమై నటించి పాత్రలో అన్నీ రకాల ఎమోషన్స్‌ను అదుతేంగా పలికించారు' అన్నారు. ద్రౌపది 2లో 'ద్రౌపతి 2' సినిమాలో రిచర్డ్ రిషి హీరోగా ,రక్షణ ఇందుసుదన్ హీరోయిన్‌గా నటించారు. నట్టి నటరాజ్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాను చోళ చక్రవర్తి (నేతాజీ ప్రొడక్షన్స్), జి.ఎం. ఫిల్మ్ కార్పొరేషన్‌తో కలిసి నిర్మించారు. ఫిలిప్ ఆర్. సుందర్ సినిమాటోగ్రఫీ అందించగా, గిబ్రాన్ సంగీతాన్ని అందించారు. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ద్రౌపది 2 నుంచి త్వరలోనే ట్రైలర్ రిలీజ్ చేసి, ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. సినిమా రిలీజ్ డేట్‌పై కూడా ప్రకటన త్వరలోనే రానుందని మేకర్స్ పేర్కొన్నారు.




# ప్రియుడితో బ్రేకప్.. అలాంటిదేం లేదు.. ప్రియా భవానీ శంకర్

తన కాలేజ్‌మేట్, స్నేహితుడు, ప్రియుడైన రాజవేల్‌తో హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ తెగదెంపులు చేసుకుందనే వదంతులకు తెరదించుతూ తన ప్రియుడితో కలిసి ఉన్న ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో పాటు తన ప్రియుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు కూడా తెలిపారు. దీంతో తమ ప్రేమ బ్రేకప్ కాలేదని ఆమె ఒక్క ఫొటోతో తేటతెల్లం చేశారు. కాగా, బుల్లితెర యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ప్రియా భవానీ శంకర్... 'మేయాద మాన్' మూవీ ద్వారా కోలీవుడ్‌కు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'కడైకుట్టి సింగం', 'మాన్‌స్టర్', 'యానై', 'తిరుచిత్రాంబలం', 'రత్నం', 'డిమాంటి కాలనీ–2' వంటి పలు హిట్ చిత్రాల్లో నటించారు. సాధారణంగా కొంతమంది హీరోయిన్లు ప్రేమలో ఉన్నప్పటికీ ఈ విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడుతుంటారు. కానీ, ప్రియా భవానీ మాత్రం తన ప్రియుడుతో కలిసి విదేశాలకు విహారయాత్రలకు వెళుతూ, అతడితో కలిసి దిగిన ఫొటోలను కూడా షేర్ చేస్తుంటారు.



# బంగ్లాలో ఆగని దాడులు

**- వరుస దాడుల్లో హిందువుల హతం**

**- తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి**



**ఢాకా,జనవరి3( వెలుతురు):**
బంగ్లాదేశ్‌లో మరో హిందువు బలయ్యాడు..వరుస దాడులతో హిందువులు భయాందోళనలకు గురవుతున్నారు.బంగ్లాదేశ్ లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్(50) అనే వ్యాపారిపై కొందరు దుండగులు దాడి చేసి.. నిప్పంటించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునేందుకు నాడు చెరువులో దూకిన ఆయన.. తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరగ్గా.. ఆయన తాజాగా మరణించాడు.

# అంతర్వేది రథ శకలాల నిమజ్జనం

**- మరోమారు వాయిదా వేసిన దేవాదాయశాఖ**



**అమరావతి,జనవరి3 ( వెలుతురు):**
బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథ శకలాల నిమజ్జన కార్యక్రమం వాయిదా పడింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథం దహనమైన సంగతి తెలిసిందే. ఆ రథం స్థానంలో కొత్త రథాన్ని అంతర్వేది దేవస్థానం ఏర్పాటు చేసింది. పాత రథాన్ని ఆగమశాస్త్ర విధానాలు, నిబంధనలకు లోబడి నిమజ్జనం చేసే కార్యక్రమంపై ఇటీవలే దేవాదాయ శాఖ కార్యాచరణ ప్రకటించింది. దీంతో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు రథ శకలాల నిమజ్జనం చేయాల్సి ఉంది. అయితే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు దేవాదాయ శాఖ ప్రకటించింది. ఆగమశాస్త్ర నిబంధనలు, మూహూర్తాలపై చర్చించిన అనంతరం దేవాదాయ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. మరింత విస్తృత చర్చల అనంతరం... పూర్తి స్థాయి ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం అభిప్రాయాలు సేకరించి రథ శకలాలను నిమజ్జనం చేయాలని నిర్ణయించింది. భక్తుల మనోభావాల నేపథ్యంలో నిమజ్జన పక్రియను మరో ముహూర్తంలో అత్యంత శాస్త్రబద్ధంగా జరపాలని దేవస్థానం, దేవాదాయ శాఖ అధికారులు భావిస్తున్నారు.

# తెలుగు మహాసభలకు అంకురార్పణ

**- శ్రీనివాస కళ్యాణంతో కార్యక్రమానికి శ్రీకారం**

**గుంటూరు,జనవరి3 ( వెలుతురు):**
మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు అంకురార్పణ జరిగింది. శనివారం ఉదయం శ్రీనివాస కల్యాణ కార్యక్రమంతో తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఇక నేటి నుంచి ఈనెల 5 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతు న్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా పలువురికి పురస్కారాలను అందజేయనున్నారు. ఐదు సువిశాల వేదికల్లో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభలకు గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరుకానున్నారు. ఆదివారం ప్రపంచ తెలుగు మహాసభల్లో మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ పాల్గొననున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు ఒక దేశాధ్యక్షుడు రావడం ఇదే ప్రథమం. ఇక సోమవారం నాడు జరిగే మహాసభల్లో సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు పాల్గొననున్నారు. ప్రముఖుల హాజరుతో ప్రపంచ తెలుగు మహాసభలు మరింత వైభవంగా సాగనున్నాయి.

## అమరావతిలో మంత్రులు, ఐఎఎస్, జడ్జిల నివాసాలు

**- పూర్తి కావచ్చాయని ప్రకటించిన మంత్రి నారాయణ**

**అమరావతి,జనవరి3 ( వెలుతురు):**
అమరావతి క్యాపిటల్ సిటీలో నిర్మిస్తున్న రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జిల నివాస భవనాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. నివాస భవనాల పనులు ఈ ఏప్రిల్‌లో పూర్తి చేసి హ్యాండ్ ఓవర్ చేయనున్నట్లు తెలిపారు. అమరావతిలో మొత్తం 4,026 భవనాలు, ప్లాట్లు నిర్మించబడుతున్నాయని చెప్పారు. వీటిలో 186 బంగ్లాలు ఉండగా, మిగతా 3,850 భవనాలు అపార్ట్‌మెంట్ మోడల్లో నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా రావడం వల్ల కొన్ని పనులు ఆలస్యం అయ్యాయని, అయితే ఇప్పుడు అన్ని నిర్మాణాలను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మంత్రుల బంగ్లాలు చాలా వరకు పూర్తయ్యాయన్నారు. జడ్జీల బంగ్లాల్లో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుద దశకు చేరిందని.. అఖిల భారత సర్వీసు అధికారుల టవర్స్ కూడా తుది దశకు చేరాయని చెప్పారు. 500 నివాస సముదాయాలను మినహా, మిగతా భవనాలు మార్చి ముగింపు వరకు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అన్ని భవనాలు పూర్తైన తర్వాత జీఏడీకి హ్యాండ్ ఓవర్ చేస్తామని.. వారు కేటాయిస్తారని మంత్రి తెలిపారు. అలాగే అమరావతి సీడ్ యాక్సిస్ రోడ్ కోసం భూసేకరణ నోటిఫికేషన్ వచ్చే బుధవారం (జనవరి 7) ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇంకా 4.5 ఎకరాలు భూమి రావాల్సి ఉందని, ఇందులో 2 ఎకరాలు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# ఉమ్మడి ఏపిలో కూడా ఇలా జరగలేదు

**- స్పీకర్ తీరు బాధాకరమన్న గంగుల కమలాకర్**



**హైదరాబాద్,జనవరి3 ( వెలుతురు):**
ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇన్ని అవమానాలు ఎదుర్కోలేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కిరణ్‌కుమార్ రెడ్డి అప్పట్లో స్పీకర్‌గా ఉండే అని.. ఆ తర్వాత మనోహర్ అయ్యారని.. అయినా ఉద్యమ సమయంలో ఇలాంటి అవమానాలు జరగలేదని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న సభ్యులు అందరికీ సమాన హక్కులు ఉంటాయని అప్పటి స్పీకర్ మనోహర్ తమకు సమయం ఇచ్చేదని గుర్తుచేశారు. కానీ నిన్న అసెంబ్లీలో స్పీకర్ తీరు బాధాకరమని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా నిర్బంధం చేయలేదని.. మా గొంతు నొక్కలేదని గంగుల కమలాకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాలిపోయిన మోటార్లు, ఎండిపోయిన పంటలను అసెంబ్లీకి తీసుకొనిపోయామని గుర్తుచేశారు. పక్షపాత వైఖరితో ఉండకండి అని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు హితవు పలికారు. మీ వ్యవహర శైలిని మార్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రికి ఎలాంటి హక్కు ఉంటుందో అందే అందరు సభ్యులకు ఉంటుందని తెలిపారు. మా హక్కుల కోసమే మాట్లాడామని చెప్పారు. నిన్న అసెంబ్లీలో గిల్లికజ్జాలు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూశాడని గంగుల కమలాకర్ అన్నారు. మమ్మల్ని తిట్టేందుకే సభకు వచ్చాడని, కడుపునిండా తిట్టి వెళ్లాడని విమర్శించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి రెండు గంటలు మాట్లాడతాడా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ఎజెండా కూడా పొద్దున రెండుగంటలకు ఇస్తారా అని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంపై మాట్లాడటానికి నేను, జగదీశ్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వమని చెప్పడమేంటని స్పీకర్‌పై గంగుల కమలాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి మేం భజన చేయాలా అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ హుందాగా నడిచిందని తెలిపారు. గత స్పీకర్ ప్రతిపక్షాలకు తగినంత సమయం ఇచ్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుత స్పీకర్ బీఆర్ఎస్ సభ్యుల గొంత నొక్కేందుకు పనిచేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లా, రేవంత్ ప్యాలెస్‌లా నడిపిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి భజన చేసేందుకు అసెంబ్లీకి వెళ్లాలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్, సీఎం సభ సంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారని అన్నారు.

# ప్రకృథి వ్యవసాయం చేసే రైతులకు బాసట

**- అదనంగా 4వేల ప్రోత్సాహం ఇవ్వాలన్న మాధవ్**



**విజయవాడ,జనవరి3( వెలుతురు):**
ప్రకృతి వ్యవసాయం చేసే వారికి అదనంగా రూ.4 వేలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. విజయవాడలో శనివారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై సహజ రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ విధానంతో మంచి దిగుబడి సాధించిన అన్నదాతలను మాధవ్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు మాధవ్. ప్రకృతి వ్యవసాయం చేసే వారి ఇబ్బందులు, కొత్త పద్ధతులు, ఆదర్శవంతమైన సాగుచేసే వారితో నేడు ఈ సదస్సు ఏర్పాటు చేశామని వెల్లడించారు పీవీఎన్ మాధవ్.ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా విజయవంతమైన రైతన్నల అభిప్రాయాలు, అనుభవాలు వివరించారని అన్నారు. ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. జాతీయ, ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఫసల్ భీమా, రైతులకు ఇన్‌ఫుట్ సబ్సీడీ ఇచ్చేలా భరోసా ఇచ్చారని వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం చేసే వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని సూచించారు. దేశంలో ముప్పై శాతం మంది ప్రకృతి వ్యవసాయం రావాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ఆర్థిక స్వావలంబన కావాలంటే ప్రకృతి వ్యవసాయ విధానమే మార్గమని చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్. ఇతర దేశాలపై ఆధారపడి యూరియా, పురుగు మందులు కొనే విధానం ఆగిపోవాలని సూచించారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. రైతు బజార్లలో కొన్ని స్టాల్స్‌ను పెడుతున్నారని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులతో ప్రత్యేకంగా సంతలు, రైతు బజార్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. కేంద్రం అమలు చేసే పథకాల గురించి అందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని కోరారు. ఈరోజు సదస్సులో చేసిన తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరిస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

# తెలుగు భాష వల్ల మనకు గుర్తింపు

**- జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహా**

**గుంటూరు,జనవరి3( వెలుతురు):**
తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు లభిస్తుంది అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ అన్నారు. మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరులో వైభవంగా జరుగుతున్నాయి. శనివారం మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ పాల్గొని ప్రసంగించారు. ఇంత పెద్ద తెలుగు సభ జరుగుతుందని తాను కలలో కూడా ఊహించలేదని చెప్పారు. మనిషికి పుట్టుకతోనే మాతఅబంధం, భాషాబంధం ఏర్పడతాయన్నారు. భాష కేవలం భావవ్యక్తీకరణకు మాత్రమే కాదు. ఒక ప్రపంచాన్ని సృష్టించేంత బలం భాషలో ఉంది అని తెలిపారు. మనందరం భాష వల్ల బంధువులం అని అన్నారు. తెలుగు భాష వల్ల మనకు ఓ గుర్తింపు లభిస్తుంది అని హర్షాన్ని వ్యక్తం చేశారు. అధికార వ్యవహారాల్లో తప్పనిసరిగా తెలుగు ఉండాలి అని చెప్పారు. జిల్లా స్థాయి వరకు కోర్టు కార్యకలాపాలు తెలుగులో జరగాలి అని కోరారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com